ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 09, జనవరి 2024 16 పేజీలు



## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, జనవరి 8, ప్రభాతవార్త : రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సచివాలయంలోని వారి కార్యాలయంలో ఖమ్మం పోలీస్ కమిసనర్ సునీల్‌దత్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# గొర్రెల పంపిణీ పథకం.. అమలయ్యేనా?

ఖమ్మం, ప్రభాతవార్త: ఆరేళ్ళు గడుస్తున్నా.. అసంపూర్తిగానే జీవాల పంపిణీ కార్యక్రమం ఆగిపోయింది. రెండో విడత గొర్రెల కోసం అనేకమంది లబ్ధిదారులు తమ కాంట్రిబ్యూషన్ కింద డిడిల రూపేనా వేలాది రూపాయలను ప్రభుత్వానికి చెల్లించారు. తొమ్మిది నెలలు గడిచిపోతున్నా గొర్రెల పంపిణీ కార్యక్రమం అటకెక్కినట్లే కనిపిస్తుంది, గత ప్రభుత్వం అక్టోబర్ మాసంలో గొర్రెల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడానికి కసరస్తు చేస్తున్న తరుణంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. ఫలితంగా గొర్రెల పంపిణీ కార్యక్రమం అర్ధాంతరంగానే ఆగిపోయింది.

రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు విలవిల
బ్యాంకుల్లోనే మూలుగుతున్న కోట్ల రూపాయలు
కొత్త సర్కారు కరుణించేనా



2 లో..



# రేషన్‌బియ్యం రీ సైక్లింగ్ కాకుండా చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కొత్తగూడెం, జనవరి 8 – ప్రభాతవార్త: రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు సకాలంలో ఆన్‌లైన్ చేయాలని సీఎస్ శాంతికుమార్ ఆదేశించారు. సీఎంఆర్, రైస్ డెలివరీ, ప్రజాపాలనపై మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. వానాకాలం, యాసంగి, సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తులో ఆన్‌లైన్ నమోదు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రుక్మిణి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్‌బాబు పాల్గొన్నారు.



2 లో..

# బూడిద ముసిరిన బతుకులు

అశ్వారావుపేట-ప్రభాతవార్త సమాజ ఆర్థిక ప్రగతికి "పారిశ్రామికీకరణ" ముఖద్వారమని అంగీకరించాల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ మాటకు మరో వాదన లేదుకూడా. ఐతే తదనుగుణంగా ఎదురయ్యే కాలుష్య సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు.,సాంకేతిక ప్రత్యామ్నాయాలు మనకు తెలిసినవే. అవన్నీ అనుసరిస్తున్నా పరిశ్రమలనుంచి పొల్యూషన్ అవస్థలు చాలా చోట్ల తప్పడంలేదు. వీటిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్-అనేక రాష్ట్రాల హైకోర్టులు-ఆపై సుప్రీం మొదలుకుని ప్రపంచ న్యాయస్థానాల దాకా ఫిర్యాదులు.,తీర్పులు ఇలాటి పరంపరా నిత్యకృత్యమైంది.

అశ్వారావుపేటని కమ్మేస్తున్న కాలుష్యం
పవర్‌స్టేషన్ నుంచి వెలువడుతున్న ఏష్
అనారోగ్యం బారిన అమాయక ప్రజలు
వాహనాలు-ఇళ్ళు సర్వం సర్వనాశనం
సేఫ్టీ మెజర్స్ ఉన్నాయంటున్న ఫ్యాక్టరీ యాజమాన్యం
12 మెగావాట్ల ఉత్పత్తి ఇప్పటికే ఆపేశారు



2వ పేజీలో...

# పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌కు ఆత్మీయ వీడ్కోలు



2వ పేజీలో...

# నిర్దేశిత సమయంలో దరఖాస్తులు పూర్తి చేయాలి

సీఎం ఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ పై దృష్టి పెట్టాలి : కలెక్టర్ విపి గౌతమ్



16వ పేజీలో...

# ప్రతీ దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

## గొర్రెల పంపిణీ పథకం అమలయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవల నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత తొమ్మిది నెలల క్రితం డీడీల రూపేనా చెల్లించిన వేలాది రూపాయలు బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయే తప్ప తమ గోస పట్టించుకునే నాథుడే కరవయ్యారని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. కాగా రాజకీయ చక్రబంధంలో గొల్ల కురుమలు కొట్టుమిట్టాడాల్సిన దుస్థితి నెలకొన్నది. జీవాల పంపిణీ కార్యక్రమం నాడు అడుగుల ముందుకు ఆరడుగుల వెనుకకు అన్న చందంగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఉపెన్నికలు వచ్చినా అక్కడ పాలకులకు గుర్తు వచ్చేది ఈ గొల్ల కురుమల సామాజిక కుటుంబాలే.. ఒక్కసారి మాట ఇస్తే తప్పరని భావించిన పాలకులు గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న మహోన్నతలక్ష్యంతో 2017 సెప్టెంబర్ 2న జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏడాదిలోపే జీవాల పంపిణీ కార్యక్రమాన్ని ముగించాలని ప్రభుత్వం తొలుత భావించింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారులు అలసత్వం, నేతల నిర్లక్ష్యంతో ఆరు సంవత్సరాలు గడిచిపోయిన గొర్రెల పంపిణీ అర్ధాంతరంగా ఆగిపోయింది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం గతంలో ఉన్న యూనిట్ ధరను పెంచుతూ మార్గదర్శకాలను జారీ చేసింది. యూనిట్ కాస్ట్ 1లక్ష,75వేలుగా నిర్ణయించింది. లబ్ధిదారుని వాటాగా రూ.43,750 నిర్ణయించగా ప్రభుత్వం నుంచి ఒక లక్ష 31 వేల, 250 లబ్ధిదారులకు అందాల్సి ఉంది ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేసే జీవాల కాపరులకు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బూడిద ముసిరిన బతుకులు

(మొదటి పేజీ తరువాయి..)

ఐతే అంతిమంగా సగటు పౌరుడు కోరుకు నేది కాలుష్య రహిత పారిశ్రామికీకరణ. ఒకవేళ ఇది అత్యాశే అనుకున్నప్పుడు ఆ కాలుష్యాన్ని కనీసం కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు ప్రయత్నిం చడం. ఇదీ స్థూలంగా ఇండస్ట్రీస్-వాటి దుష్పరిణామాలకు సంబంధించిన అంశం. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే.,ఇప్పుడు అశ్వారావుపేట పట్టణం "బూడిద నెత్తికెత్తుకుని" అవస్థలు పడుతున్నది. ఒక మినీ థర్మల్ పవర్ స్టేషన్ వెదజల్లే "ఏష్" తో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తలుపులు బిడాయించుకున్నా ఇళ్లల్లోని వస్తువులన్నింటిమీదా ఇదే వరస. ఏ సందులోనైనా వాహనాలను ఓ అరగంటపాటు నిలబెట్టి చూడండి. వాటిపై ఈ దరిద్రం ఎంత పేరుకుపోతుందో. అటునుంచి అటే వాటర్ సర్వీసింగ్ సెంటర్‌కి పరుగెత్తాలి ్సందే. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ ఇంట్లో ఎన్నో గాథలు. దీనికితోడు పట్టణంలో ఈ బూడిద కారణంగా శ్వాసకోశ వ్యాధులు మితిమీరిపోతున్నాయని, క్యాన్సర్ కారక మెటాలిక్ టాక్సిన్స్ స్థానిక సమాజాన్ని చుట్టుముట్టేస్తున్నదని ఇలాంటి వార్తలెన్నో రోజూ వినపడుతున్నాయి. ఫలానా మనిషికి ఫలానా ఫ్యాక్టరీ బూడిద వల్లే జబ్బులు వస్తున్నాయనడానికి చాలా శాస్త్రీయ అధ్యయనం జరగాలి. అప్పటిదాకా దీన్ని ఇతిమిద్ధంగా ధృవీకరించలేం. అలా అని అసలు ఈ పవర్‌హౌస్ కి క్లీన్‌చిట్ ఇవ్వడానికీ వీలులేదు. సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుంది. అదే నిష్పత్తిలో ప్రజల భయాందోళనలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రతీ ఒక్కరూ దీనిపై చర్చించుకోవడమే తప్ప.,ఆ పారిశ్రామిక వేత్తల జోలికి వెళ్ళడానికి అంత తొందరగా ముందడుగు వేయరు. అంత దాకా ఎందుకు ప్రభాతవార్త ఈరోజు కల్పించుకుని "పిల్లిమెళ్లో గంట" కడితేనే తప్ప చైతన్యానికి తొలి అడుగు పడదు. అందుకనే అశ్వారావుపేటతో పాటు చుట్టుపక్కల గరిష్ఠంగా మూడు నుంచి ఐదు కిలోమీటర్ల పరిధిలో నివసించే ప్రజలందరి కోసం ఈ వ్యాసాన్ని అందించడం జరుగుతున్నది.

### పవర్ ప్లాంట్ వెదజల్లే కాలుష్య మూలకాలు

మెర్క్యూరీ(50శాతం)-నాన్‌మెర్క్యూరీ-మెటాలిక్ టాక్సిన్స్(20నుంచి60శాతం)-యాసిడ్‌గ్యాస్(75శాతం)-ఆర్గానిక్‌ఎయిర్ టాక్సిన్స్(డయాక్సిన్)-సల్ఫర్‌డయాక్సైడ్-నైట్రోజన్ ఆక్సయిడ్-పార్టిక్యులేట్‌మ్యాటర్(పిఎం)-కార్బన్‌డయాక్సయిడ్-వంటి ప్రదామకర కాలుష్యం సమాజం మీదకు వెదజల్లబడుతుంది. విద్యుదుత్పత్తి సమయంలో హైటెంపరేచర్‌తో బొగ్గుని మండించే సమయంలో వెలువడే యాట్రోపికేషన్ పాస్ఫరస్-నైట్రోజన్ లయితే సమీపంలోని చెరువులు-సరస్సులు-ఇతర వాటర్ బాడీస్‌మీద ఆలేజాతి (ఆకుపచ్చని తెట్టు) అల్లుకుపోయి నీళ్ళలో ఆక్సిజెన్ లెవెల్స్‌ని నాశనం చేస్తుంది. దీన్ని "ఆల్గేబూమ్స్" అని పిలుస్తారు. దీనివల్ల ఎకో సిస్టం దెబ్బతినిపోయి నీటిలోని జీవరాసి నశించిపోతుంది. అనేక టాక్సిన్స్ వృద్ధి చెంది ఈ నీటిని పశువులు తాగినప్పుడు అనారోగ్యం పాలవుతాయి. ఇందులో ఇంత అనర్థం ఉంది. ఏదో రోజులు గడిచిపోతున్నాయి కాబట్టి ఎవ్వరూ సీరియస్‌గా పట్టించుకోవడంలేదు. కానీ పవర్‌జనరేషన్ తో పాటు ప్రమాదకర కాలుష్యం నిశ్శబ్దంగా పాకిపోతున్నది. ఏదో ఒక రోజు సమాజమంతా తిరగబడే పరిస్థితులు అనివార్యమవుతాయి.

### ప్రజలు చేయాల్సిందేంటి ? సుప్రీం కోర్టు చెప్పిందేంటి ?

ఇందుకు మనవద్ద కొన్ని మార్గాలున్నాయి. పవర్‌జనరేషన్ నిర్వాహకులు వారి స్థాయిలో వారు సేఫ్టీ మెజర్స్ తీసుకుంటున్నామనే అంటారు. అది నిజం కూడా కావచ్చు. అయినా కాలుష్యం తప్పని పరిస్థితులు ప్రతీచోటా ఉంటాయి. ప్రజల్లో చైతన్యం రానంతదాకా పారిశ్రామిక వేత్తలు కూడా స్పందించరు. ఎవ్వరూ మాట్లాడట్లేదు కదా అని వారిపని వారు చేసుకుపోతారు. కానీ ఇది భవిష్యత్తరాలకు ప్రమాదం. కాబట్టి ఈమధ్యన భారత అత్యున్నత న్యాయస్థానం ఒక డైరెక్షన్ ఇచ్చింది. అదెప్పుడో కాదు 03.01.2024 తేదీనే. బిప్‌లాబ్‌కుమార్‌చౌదరి (ఎన్‌జిటికి కోల్‌కతా వారి ఆర్డర్‌మీద అప్పీల్) వర్సెస్ యూనియన్ మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ల మధ్యన సాగిన పొల్యూషన్ అంశం సుప్రీంకోర్టుకి అప్పీల్ గా వెళ్ళింది. సివిల్‌అప్పీల్‌డైరీ నెంబర్: 50124/2023 పై గౌరవ జస్టిస్ సంజీవ్‌ఖన్నా., జస్టిస్ దీపాకర్‌దత్తా లతో కూడిన డివిజన్ బెంచ్., కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి ఒక సూచన చేసింది. నిజానికి ఇది స్టోన్‌క్రషర్స్ నుంచి వెలువడే డస్ట్‌కి సంబందించిన అంశం. ఐతే న్యాయమూర్తులు చెప్పిందేమంటే ఈ కాలుష్యం కారణంగా ప్రజలకు ఎదురవుతున్న అనర్థాలేంటో ముందు ఒక శాస్త్రీయ అధ్యయనం చేయాలని, అందుకు 8 వారాల సమయం తీసుకుని, ఆపై నిపుణుల కమిటీ అధ్యయన వివరాలను కోర్టుముందు పెట్టాలంటూ ఆదేశించారు. దీన్ని ఈసందర్భంగా ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే., కాలుష్యమేదైనా అశ్వారావుపేటలో కూడా ఇదే పరిస్థితి. ఆ పవర్‌ప్లాంట్ నుంచి బూడిద వెలువడుతున్న మాట కాదనలేనిది. అందుకనే ఈమధ్యనే 12 మెగావాట్ల ఉత్పత్తి యూనిట్‌ని ఆపేశామని అందులోని కొందరు ప్రభాతవార్తకు చెప్పారు. అంటే ఇక్కడ సమస్య ఉన్నదని యాజమాన్యం కూడా అంగీకరించినట్లే. ఇది ప్రతీచోటా ఉన్న సమస్యే. ఐతే దీన్నుంచి వెలువడే కాలుష్యం స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని ఏమేరకు పాడుచేస్తున్నదనే దానిపై అసలు వాస్తవాలేమిటో తెలుసుకునేందుకు ఇదే దారిలో నడవాలి.

ఎన్‌జిటి-అత్యున్నత న్యాయస్థానాల తలుపుతట్టాలి. మన సమస్య ఇలా ఉన్నదని చెప్పాలి. శాస్త్రీయ అధ్యయనాన్ని కోరాలి. మన అనుమానాలు నిజమై ఈ యూనిట్‌వల్ల ఆరోగ్యాలు హరించుకుపోతున్నాయని తేలితే అప్పుడు ఏం చేయాలో ఆలోచించవచ్చు. ఇందుకు ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలి. అవసరమైతే పార్టీలకతీతంగా ఒక పోరాట కమిటీని ఏర్పాటుచేసుకోవాలి. ఇక్కడ ఎంత శక్తివంతమైన సబ్‌మెర్సిబుల్ మోటార్లు నీళ్ళుతోడిపారేస్తున్నాయో కూడా పనిలోపనిగా బయటపడేలా చూడాలి. ఇదంతా జరిగినప్పుడు మాత్రమే అందరికీ మంచి జరుగుతుంది. ఫ్యాక్టరీలు మూసేయమనడం సహేతుకం కాదు. అలా జరగదు కూడా. సంపూర్ణ కాలుష్య నివారణకు కొత్త దారులు వెదకాలి. చివరిగా ఒక కొసమెరుపు ఉన్నది. అదేమంటే ఒక కీలక అధికారి ఈ అంశంమీద మాట్లాడుతూ ఒక మాట అన్నారు. 1970-80 ల్లో తొలుత ఈ ఫ్యాక్టరీ పెట్టినప్పుడు అశ్వారావుపేటకు చాలా దూరంగా ఉన్నదని, క్రమేపీ యూనిట్ చుట్టూ నివాస కాలనీలకు గ్రామపంచాయతీలు అనుమతులు ఎలా ఇచ్చాయో., ఆలోచించా లన్నారు. నిజమే కానీ 1970-80లో ఇక్కడ పెట్టిన ఫ్యాక్టరీ పేపర్ తయారీ. కాలనీలన్నీ నిర్మాణం జరిగి ప్రజలంతా పెద్దసంఖ్యలో ఇక్కడ కాపురాలకొచ్చాకే కదా మీరు ఈ మధ్యన "పవర్‌జనరేషన్" గా మార్చారు. మరి ఫ్యాక్టరీ యాజమాన్యం దీనికేం సమాధానం చెబుతుంది. అందువల్ల ఇటు పారిశ్రామిక వేత్తలు-అటు ప్రజలు ఇలా పరస్పరం వాదులాడుకోవడం కాదు. ఉభయతారక పరిష్కారాన్ని అన్వేషించాలి. మేం తురుంఖాన్‌లమని మేమేం చేసినా చెల్లుతుందని ఏ శ్రీమంత పారిశ్రామిక వేత్తలు కూడా అనుకోకూడదు. సమాజ హితం ముందు ఈ ఆర్థిక స్థితులు చాలాచాలా తక్కువనే విషయాన్ని మరచిపోకూడదు.

### సేఫ్టీ మెజర్స్ పాటిస్తున్నాం : జిఎం ఎన్‌వి రెడ్డి

ఈ అంశంమీద పవర్‌ప్లాంట్ జనరల్ మేనేజర్ నామాల.వెంకటరెడ్డి వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా అయన స్పందించారు. పట్టణంమీదకి బూడిద పోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రెడ్డి అన్నది ఈ ఒక్కమాటే. మరి ఎలాంటి చర్యలు తీసుకుంటారు ?అలాంటివేవైనా ఉంటే ఇంతకుముందు తీసుకోలేదా ? సమస్య వచ్చింది కాబట్టి ఇప్పుడు ఇన్నాళ్ళకు ముందుకు వచ్చారా ? లేక ఆ రక్షణ చర్యలు ఇప్పటికే కొనసాగుతుండగా, ఇంకా మెరుగైన మార్గాన్ని అన్వేషిస్తారా అనే ప్రశ్నలకు సమాధానాలు కొన్నాళ్ళు ఆగితేనే.

## నిర్ధేశిత సమయంలో ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలి

ఖమ్మం, జనవరి 8, ప్రభాతవార్త ః

2022-23వానాకాలం, యాసంగి సీఎం ఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన ధరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు లక్ష్యాలను నిర్ధేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నిర్ధేశిత గడువు జనవరి 31లోగా సీఎంఆర్ రైస్ సరఫరా పూర్తయ్యేలా చూడాలని రేషన్ రిసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్న వానాకాలం ధాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజాపాలన ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో తీసుకోల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్పరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లలో ప్రతిరోజు నిర్ధేశిత లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు సీఎం ఆర్ రైస్ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని నిర్ధేశిత సమయంలోగా జిల్లా నుండి పెండింగ్ ఉన్న కష్టం మిలినంగ్ రైస్ సరఫరా పూర్తవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం కింద వచ్చిన మొత్తం ధరఖాస్తులను నిర్ధేశిత గవుడులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ వీడియో కాన్పరెన్స్ లో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, జడీప సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, డీపీవో హరికిషన్, డీసీవో విజయకుమారి, డీసీఎస్‌వో శ్రీలత, ఏడి అగ్రికల్చర్ సరిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఖమ్మం, ప్రభాతవార్త

బదిలీపై కేంద్ర సర్వీసులకు వెళ్తున్న పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్‌కు ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నగరంలోని కెఎల్ సి లో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీసు సిబ్బంది హాజరై ఘనంగా సన్మానించారు. పలువురు పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమైనప్పటికి శాంతిభద్రతలు తనదైన శైలిలో పరిరక్షిస్తూ ప్రజలకు దగ్గరయ్యేలా... బాధితులకు అండగా నిలవాలనే ఐడియాలజీతో తాను పనిచేస్తూ..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సమన్వయం పరుస్తూ విజయవంతంగా ముందుకు నడిపించిన జిల్లా పోలీస్ అధికారి బదిలీ కావటం కొంత బాధాకరమని అన్నారు. కీలకమైన కేంద్ర సర్వీస్ విభాగానికి వెళ్తున్న పోలీస్ కమిషనర్ మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సిబ్బంది తనపై చూపిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు. జిల్లాతో ఉన్న అనుబంధాన్ని, మీ అందరి సహకారాన్ని ఎన్నటికీ మరువలేనని అన్నారు. మరో రెండు రోజుల్లో కేంద్రం సర్వీస్ లోని కీలక విభాగంలో భాధ్యతలు తీసుకునేందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం ఆనంతరం ఆయనపై పూల వర్షం కురిపిస్తూ పోలీస్ సిబ్బంది అభిమానాన్ని చాటుకున్నారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏసీపీలు గణేష్, హరికృష్ణ, ప్రసన్న కుమార్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, శివరామయ్య, రవి, నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐలు, సిఐలు, ఎస్సైలు, సెక్షన్ సూపరిండెంట్ జానకీరాం పాల్గొన్నారు.

## పర్ణశాల చరిత్ర తెలిసేలా ప్రచారం చేయండి

### -పర్ణశాలను సందర్శించిన దేవాదాయ కమిషనర్ అనిల్‌కుమార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఎంతో ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పర్ణశాల పుణ్యక్షేత్ర విశిష్టతను భక్తులకు ప్రజలకు తెలిసేలా వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహించి పర్ణశాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ సిబ్బందికి సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సోమవారం ఆయన సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి పలువురు సిబ్బందితో మాట్లాడుతూ .. ఎంతో ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పర్ణశాల గురించి భక్తులకు తెలియజేసేలా కొత్తగూడెం బస్టాండ్, రైల్వేస్టేషన్, భద్రాచలం బస్టాండ్, భద్రాచలం నుండి పర్ణశాల వరకు ఆర్ అండ్ బీ రోడ్డులో పలు చోట్ల పర్ణశాల చరిత్రను తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, భక్తులకు



పర్ణశాల మార్గం అవగాహన కలిగేలా ఆ ఫ్లెక్సీల్లో సూచించాలని ఆయన ఆదేశించారు. అలాగే పర్ణశాల క్రాస్ రోడ్డు నుండి దేవాలయం వరకు పర్ణశాల చరిత్ర సీతమ్మవారి కుటీరం, నారచీరల ప్రదేశాలను వివరిస్తూ భక్తులకు అర్థం అయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, దేవాలయం చుట్టూ పర్ణశాల చరిత్రతో కూడిన చిత్రమాలికతో రాసిన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి, ఏఈవోలు భవాని రామకృష్ణ, శ్రావణ్‌కుమార్, ఈఈ రవీంద్రరాజు, ఈవో సీసీ వెంకటేశ్వర్లు, పర్ణశాల దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్సా ట్రస్ట్ ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు వితరణ



**రూ. 25వేలు విలువ చేసే ఎంసెట్ మెటీరియల్**

**ప్రిన్సిపల్‌కు అందజేసిన పర్సా పట్టాభి దంపతులు**

కారేపల్లి, జనవరి 8, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత విద్యను అభ్యసించేందుకు వంతు సహాయ సహకారాలను ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ దంపతులు పర్సా పట్టాభి రామారావు విజయలక్ష్మీలు అందిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వచ్చే అనేకమంది విద్యార్థులకు చేయూతనందించే క్రమంలో పర్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 2సంవత్సరాలుగా స్టడీ మెటీరియల్‌ను



సమకూర్చినారు. ఈ క్రమంలో మండల కేంద్రమైన కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం పర్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంసెట్ పుస్తకాలను వితరణగా అందజేశారు. పర్సా అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, విజయలక్ష్మీ దంపతులు కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలంకు రూ. 25వేలు విలువ చేసే ఎంసెట్ పుకాలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం మాట్లాడుతూ.... పర్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత సంవత్సరం రూ. 15000లు వ్యయంతో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఎంసెట్ పుస్తకాలను వితరణగా విద్యార్థులకు ఎంసెట్ పుస్తకాలను వితరణగా అందించారని అన్నారు. కళాశాలలో ఎంసెట్ పాఠ్యాంశాలు బోధిస్తున్నా సరైన పుస్తకాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఈ విషయాన్ని పట్టాభి రామారావు దృష్టికి తీసుకొని వెళ్ళడంతో గత సంవత్సరం ఎంసెట్ పుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు అందజేశారన్నారు. దీంతో కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఒకేషనల్ కోర్సులలో చదువుకొని ఎంసెట్ పరీక్షలకు హాజరైన 24మంది విద్యార్థులకు వివిధ కళాశాలలో ఫార్మసీ నర్సింగ్, ఇంజనీరింగ్ సీట్లు సాధించారని, ఇద్దరు విద్యార్థులు జేఈఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎన్ఐటీ విద్యాసంస్థలలో సీట్లు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 119మంది ఉన్నారని, వీరందరి కోసం ఎంసెట్ పుస్తకాలు వితరణకు సంప్రదించగా పర్సా పట్టాభి రామారావు, విజయలక్ష్మీ దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకొని రూ. 25వేలు వ్యయంతో పుస్తకాలు అందించడం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడానికి ఉపయోగపడుతుందని, విద్యార్థుల తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టాభి రామారావు, విజయలక్ష్మీ దంపతులు మాట్లాడుతూ.... విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. కళాశాలలో విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు ప్రధానోపాధ్యాయులు సింహాచలం ప్రత్యేక శ్రద్ధ చూపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు, కళాశాల అధ్యాపక సిబ్బంది5 జయప్రకాష్, మోహన్, దుర్గాప్రసాద్, రమా, లక్ష్మీనారాయణ, బాబురావు, ఖాసీం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు: తాటిపల్లి సుధీర్

కొణిజర్ల,జనవరి08,ప్రభాతవార్త: మండల పరిధిలో పల్లిపాడు గ్రామంలో పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల10న ఉదయం 10గంటలకు ఫ్రెండ్స్ యూత్ మందిర ప్రాంగణంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు తాటిపల్లి సుధీర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించి మహిళల్లో చైతన్యాన్ని కలిగించాలనే సదుద్దేశంయంతో ప్రముఖ సంతూర్ సోప్ కంపెనీ వారి సహాయ సహకారాలతో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని, అట్టి ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నాల్గో బహుమతి నుంచి 13వ బహుమతి వరకు పది మందికి కన్సొలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, వీటితో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు సంతూర్ వారి గిఫ్ట్ హ్యాంపర్ ఇవ్వడం జరుగుతుందని, ఈ బహుమతులను 2021 మిస్సెస్ ఇండియా రన్నరప్ డాక్టర్ ఎం.ఏ.ఫర్హా చేతుల మీదుగా డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుందని, ఈ బహుమతులకు స్పాన్సర్ సంతూర్ వారు అదేవిధంగా ముగ్గుల పోటీ నిర్వహించడానికి ఆర్గనైజింగ్ స్పాన్సర్ పల్లిపాడు గ్రామ వాసి నల్లగొర్ల భరత్, కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ యూత్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోటీల్లో పాల్గొనగేవారు ఎవరికి వారు వారి వారి వస్తువులు వారే తీసుకొని రావాల్సి ఉంటుంది. పోటీలో పాల్గొనే వారు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపి అట్టి ముగ్గుల పోటీల్లో పాల్గొనే వాళ్ళు ముగ్గుతో పాటు సంతూర్ గురించి ఒక కొటేషన్ కూడా వ్రాయాల్సి ఉంటుంది. దానికి కూడా పాయింట్స్ ఉంటాయి. ఈ పోటీలో ఎక్కడి మహిళలు అయిన పాల్గొనవచ్చని, సంతూర్ వారి ముగ్గుల పోటీల్లో పాల్గొని విజయవంతం చేసి సంక్రాంతిని ముగ్గులతో రంగులమయం చేయాలని కోరారు.

## హెల్త్ క్యాంపులు విజయవంతం



కొణిజర్ల,జనవరి08,ప్రభాతవార్త: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గుబ్బగుర్తి, అంజనాపురం గ్రామాల్లో వివిధ రకాల వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నవలు ఆరోగ్య కార్యక్రమాల్లో ముఖ్యమైన వ్యాధులు అసంక్రమిక వ్యాధులైన బిపి, షుగర్, టిపి, సికెల్ సెల్ అనీమియా, చిన్న పిల్లల వ్యాధి నిరోధక టీకాలపై అవగామన కల్పించి అనారోగ్యంతో ఉన్న పలువురికి పరీక్షలు చేశామని, హెల్త్ క్యాంపులు విజయవంతం జరిగిందని సామాజిక ఆరోగ్య అధికారి మధుసూదన్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో గుబ్బగుర్తి ఎంఎల్‌హెచ్‌పి తులసి, ఆరోగ్య కార్యకర్త ఉమాదేవి, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను 10వ తేదీ లోపు చెల్లించండి...

కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:



వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను ఈ నెల 10వ,తేదీ లోపు చెల్లించాలని తద్వారా రాయితీని పొందాలని కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ సోమవారం కోరారు. ఈ సౌ ద ర్ వ కా శా న్ని వినియోగించుకోవాలన్నారు. సంబంధిత వాహనదారులు త్వరపడి చలానాలను చెల్లించి రాయితీ పొంది డబ్బును ఆదా చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ సేవల ద్వారా కూడా చెల్లించుకోవచ్చునని తెలిపారు. ఈ మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వియం. బంజర్ వాసి మృతి

పెనుబల్లి, జనవరి 8, ప్రభాతవార్త



అమెరికాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుబల్లి మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామానికి చెందిన ముక్కెర సాయి రాజీవ్‌రెడ్డి (28) మృతిచెందాడు. వియం. బంజర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ముక్కెర భూపాల్‌రెడ్డి కుమారుడు అయిన సాయి రాజీవ్‌రెడ్డి తన భార్యతో కలిసి అమెరికాలోని టెక్సాస్‌లో కారులో వెళుతుండగా ఎదురుగా వస్తున్న ట్రక్కు ఢీకొనడంతో సాయి రాజీవ్‌రెడ్డి మృతిచెందగా, భార్యకు గాయాలయ్యాయి. రాజీవ్‌రెడ్డి ఇటీవల అమెరికాలో స్వంత ఇల్లు కొనుగోలు చేసి, దాని నిమిత్తం మెటీరియల్ తెచ్చుకునేందుకు సోమవారం ఉదయాన్నే వెళుతుండగా పొగ మంచు కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు మృతుని బంధువులు తెలిపారు. రాజీవ్‌రెడ్డి మృతితో వియం. బంజర్‌తో పాటు పెనుబల్లి మండలంలో విషాధచాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి ముక్కెర భూపాల్‌రెడ్డి మండలంలోని అన్ని పార్టీల నాయకులకు సుపరిచితుడు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఫోన్ ద్వారా ముక్కెర భూపాల్‌రెడ్డిని పరామర్శించారు.

### స్వతంత్ర్య క్రైస్తవ కమిటి సంఘం ఆవిష్కరణ

కల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త



స్వతంత్ర్య క్రైస్తవ కమిటి సంఘం (ఏపిసిసి) మండల అధ్యక్షులు బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు అధ్యక్షతన మండల కేంద్రంలోని టీజీఎం వర్షిప్ సెంటర్ నందు క్రైస్తవ పాస్టర్ల ముఖ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వతంత్ర క్రైస్తవ కమిటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవ. పి. యేసోబ్‌కుమార్, ఉపాధ్యక్షులు నిర్మల్‌కుమార్, కార్యదర్శి కెనడి రాజ్ పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవుల అభ్యున్నతి కొరకు క్రైస్తవ కమిటి సంఘం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఏపిసిసి నూతన మండల అధ్యక్షులుగా తేళ్ళ ఎబినేజర్, జనరల్ సెక్రటరీగా మోదుగు జాన్ పరంజ్యోతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళ దయాకర్, జాయింట్ సెక్రటరీగా దొండపాటి సమర్పణ పాల్, కోశాధికారిగా కట్ల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి గౌడిపేరు జీవన్‌కుమార్, గౌరవ సలహాదారుగా బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు, కార్యవర్గ సభ్యులుగా ఆదూరి రాజశేఖర్, జివి. దాసన్న, నాచిముత్తు సుందర్‌రాజులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ఏపిసిసి జిల్లా కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా అధ్యక్షులు దాసరి దేవిద్‌రాజు, పి. డి దాను, ఐదు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

### 12 కల్లా ఆన్‌లైన్ పూర్తి చేస్తాం



కల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త

ఈ నెల 12వ తేదీ కల్లా ప్రజాపాలనాలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్‌ను పూర్తి చేస్తామని ఆర్డిఓ అశోక్ చక్రవర్తి తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాల్లో 95,815 దరఖాస్తులు అందాయని 161 గ్రామపంచాయితీలకు గాను 52 గ్రామ పంచాయితీలలో ఇప్పటికే ఆన్‌లైన్ అనుసంధానం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కల్లూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆన్‌లైన్ చేస్తున్న విధానాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఒ రవికుమార్, ఆర్ఐ అన్వర్, స్టాలిన్, ఎంపిడిఒ కార్యాలయ పర్యవేక్షకులు శర్మ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి సారించాలి

**-ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు, సిఐ రాజగోపాల్**



చర్ల (ప్రభాతవార్త): యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు అన్నారు. సుబ్బంపేట గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నీ సోమవారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సిఐ బూర రాజగోపాల్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ తరపున క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నామని, ఉచితంగా వాలీబాల్ కిట్లు, క్రికెట్ కిట్లు పంపిణీ చేస్తున్నామని, ప్రతి ఏడాది పోలీస్ శాఖ తరపున టోర్నమెంట్‌ను నిర్వహిస్తు ఈ ప్రాంత గిరిజన క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తు వారికి క్రీడా అభివృద్ధి సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. యువత మంచి మార్గంలో నడుచుకుంటూ చదువతోపాటు క్రీడల్లో రాణించాలి ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు జడ్పిటీసీ ఇర్పా శాంత, వాసం ముసలయ్య, కుర్సం రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ పోటీసు అద్యంతం అహ్లాదకరమైన వాతావరణంలో ముగిసాయి.

**-టోర్నీ విజేత పూసురు జట్టు**

**-రన్నర్‌గా కొంగాల జట్టు**

అద్యాంతం నువ్వా నేనా అని ఫైనల్ మ్యాచ్ వాజేడు మండలం పూసూరు జట్టు విజేతగా నిలవగా రన్నర్‌గా కొంగాల జట్టు నిలిచింది. విన్నర్ జట్టుకు ఇరవై వేల నగదుతోపాటు షీల్డ్‌ను అందించారు. రన్నర్ టీమ్ పదిహేను వేల నగదు షీల్డ్ అందజేశారు. తృతీయ బహుమతి దుమ్ముగూడెం మండలం మారేడుబాక టీం గెలుచుకోగా నాలుగవ స్థానం వాజేడు మండలం మురుమూరు జట్టు నిలిచింది.

## బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో మోడల్ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో ఈ నెల 4,5,6 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ బహుమతులను సాధించారు. బహుమతులను సాధించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడకం మోతీరు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కిన్నెరసానిలో జరిగిన వాలీబాల్,కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సత్తాను చాటి బహుమతులు సాధించారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జూనియర్ వాలీబాల్ ఆటల పోటీల్లో నుపా అన్వేష్, సీనియర్ వాలీబాల్‌లో పూనం వరుణ్ త్వరలో అదిలాబాద్‌లో జరిగే ఇంటర్ సొసైటీ లీగ్‌లో పాల్గొనుటకు ఎంపికయ్యారు. సోమవారం జరిగిన పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుమతులను సాధించిన విద్యార్థులను సిబ్బంది అభినందించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కారం సర్వేష్, పీడీ హరికృష్ణ, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీనివాస్, ఆంజనేయులు, బోడియ, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దోచుకుంటున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

**-దుమ్ముగూడెం తహసిల్దార్ వినతిపత్రం సమర్పించిన ఆదివాసీ సంఘు నాయకులు**



దుమ్ముగూడెం, (ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో ఆదివాసీ రైతాంగాన్ని దళారీ వ్యాపారస్తులు వివిధ రూపాల్లో దోచుకుంటున్నారని, ఎక్కువ ధరకు పంటను కొంటామంటూ కాటాలతో మోసాలకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు సోమవారం దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావుకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దళారీ వ్యాపారస్తులు వివిధ ప్రాంతాల నుండి దుమ్ముగూడెం మండలానికి వచ్చి ఎక్కువ ధర ఆశ చూపి కాటా వేసే సమయంలో 10 నుండి 20 కేజీల వరకు మోసాలకు పాల్పడుతున్నారని, అట్టి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరం బుర్రయ్య, సోంది రమేష్, పూనెం భద్రయ్య, కుంజా వెంకయ్య, కొర్సా సీతమ్మ, దుర్గమ్మ, ముత్తమ్మ, తదితరులు ఉన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులకు వినతి

భద్రాచలం అర్బన్, (ప్రభాతవార్త:




ఆర్‌డిఒ, ఎమ్మార్వోలకు సెంటు భూమిలేని నిరుపేదలు దరఖాస్తు స్థానిక ఏఎంసీ కాలనీలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ భూమిని సెంటు భూమి కూడా లేని నిరుపేదలు ఆర్డిఓ, తహసిల్దార్‌లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 15, 20 సంవత్సరాల నుండి అద్దెకు ఉంటూ నెలకు రూ.2వేలు, రూ.3వేలు కట్టుకుంటూ జీవిస్తున్నామని, ఇప్పుడు వచ్చినటువంటి తెలంగాణ ప్రభుత్వంలో కూడా మాకు న్యాయం జరగలేదు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం చేయాలని కోరుకుంటూ అలాగే ప్రభుత్వాన్ని స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మార్వోని, ఆర్డిఓని మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నామని అల్లాడి పౌల్ రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు తోకల దుర్గాప్రసాద్, అవులూరి సత్యనారాయణ, స్థానిక గ్రామస్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం

సారపాక (ప్రభాతవార్త): సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి నవోదయ మోడల్ పరీక్షలో పాల్గొని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ బహుమతులను ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి కె.హితేంద్ర సాయి, ద్వితీయ బహుమతి కె.నేత్రా నిఖిల్, తృతీయ బహుమతి ఎ.పృధ్వి సాయిచరణ్ రెడ్డి, అనంతరం ఆదివారం జరిగిన ప్రజ్ఞాపోటీలలో బ్రిలియంట్ విద్యార్థులు పాల్గొని ద్వితీయ బహుమతులను సాధించిన సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్ విద్యార్థులను అభినందించి మెమొంటోలను సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా బిఎన్ఆర్ మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక పోటీలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని కనుక నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే చిన్న వయసు నుండి అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొంటే పరీక్షలపై అవగాహన కలిగి ఉండవచ్చని, అప్పుడే విద్యార్థుల్లో సమర్థ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుంది. తద్వారా మీకు ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, మీ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తేగలరని బీఎన్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం

బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):



వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వనితా సారపాక వారి ఆధ్వర్యంలో వాసవి ప్రజ్ఞా వేదిక పంచ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలు, చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నటువంటి విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం సారపాక పట్టణంలో ఉన్నటువంటి రైతు వేదికలో ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్ విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వివిధ కేటగిరీల వారీగా అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ.. ఇటువంటి పోటీల వలన విద్యార్థుల జ్ఞాపకశక్తి పెంపొందించడంతో పాటు వారిలో ఉన్నటువంటి నైపుణ్యాలు పెంపొందుతాయని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. వాసవి ప్రజ్ఞావేదిక చైర్మన్ కేతేపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ.. సారపాక, భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి సుమారు పది పాఠశాలల విద్యార్థులు 300 మంది పైగా పాల్గొన్నారని, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరిగిందని, ఈ కార్యక్రమం జరగడానికి సహకరించినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ వుడతా నగేష్ కుమార్, గుడిమెట్ల సాగర్, రేపాక రాజ్యలక్ష్మి, వాసవి క్లబ్ గ్రేటర్ సారపాక అధ్యక్షులు కంచర్ల వీరభద్రం, ముత్యాలరావు, పలువురు వాసవి క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు మార్కెట్‌యార్డ్‌లో ముగ్గుల పోటీ

భద్రాచలం (ప్రభాతవార్త): సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్వహణలో ఈనెల 10వ తేదీన భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్‌లోని మార్కెట్ యార్డులో మధ్యాహ్నం 2 గంటలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. ఈ ముగ్గుల పోటీని నిర్వహిస్తున్న చిట్టే లలిత, జిల్లా కన్వీనర్ మరింగంటి పద్మావతి, వమిళ అధ్యక్షురాలు యువశ్రీ బీరాను, ప్రధాన కార్యదర్శి కనకదుర్గ, జిల్లా అధ్యక్షుడు కె.ప్రసాద్, చర్ల లక్ష్మణ్‌లను శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదు

- ట్రాక్టర్లు దొరికితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం.. -మున్నేటి పరిహారక ప్రాంతాన్ని పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్



**చింతకాని, జనవరి 8, ప్రభాతవార్త :**
ఎటువంటి ప్రభుత్వ ఆనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని వైరా ఇన్స్పెక్టర్ సాగర్ హెచ్చరించారు. మండల పరిధిలోని చిన్న మండవ మున్నేటి పరిహారక ప్రాంతాన్ని ఇసుక ర్యాంపులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ మాట్లాడుతూ.... మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వానికి సంబందించిన పత్రాలు లేకుండా ఇసుకును అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుకు రవాణా చేసి పట్టుబడితే అట్టి వాహనాలపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణాలను నియంత్రించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పోలీసులకి, అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్సై రాజేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కొల్లి శాంతమ్మ ఆదర్శప్రాయురాలు



**చింతకాని, జనవరి 8,, ప్రభాతవార్త :**
కొల్లి శాంతమ్మ ఆదర్శప్రాయురాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం పేర్కొన్నారు. రాఘవాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కొల్లి గోవిందరావు మాతృమూర్తి కొల్లి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శాంతమ్మ దశదిన కర్మ సోమవారం రాఘవాపురంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని నేటి తరానికి శాంతమ్మ ఆదర్శప్రాయురాలన్నారు. శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవింరావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి లతాదేవి, మహిళా నాయకురాలు తాటి నిర్మల, మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు, సహాయ కార్యదర్శి మహేష్, గోపాలరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్‌రావు, కూచిపూడి రవి, పగిడిపల్లి యేసు, కాంగ్రెష్ పార్టీ జిల్లా అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎంపీపీ పూర్ణయ్య, కొదుమూరు సర్పంచ్ నక్కనబోయిన సుజాత, ఎంపీటీసీ నారాపోగు హేమ, నాయకులు దొబ్బల వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



**ఎర్రుపాలెం,జనవరి 8, ప్రభాతవార్త :**
ఉన్న పాఠశాల నందు 10సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన దేవరకొండ వెంకటేశ్వర్లు(డివి) డిప్యూటేషన్‌పై వివిధ పాఠశాల నుంచి ఉపాధ్యాయులు వచ్చిన నారాయణదాసు, కృష్ణమూర్తి, కమన్ ఇటీవల బదిలీపై వెళ్ళగా వారిని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరావు సమక్షంలో పాఠశాల నందు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బొబ్బిళ్ళపాటి బాబూరవు, నందిగం సందీప్, బొబ్బిళ్ళపాటి మోషే, విద్యాకమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య అక్షితలు పంపిణీ



**ఎర్రుపాలెం,జనవరి 8, ప్రభాతవార్త :**
ఎర్రుపాలెం మండల కేంద్రంలో సోమవారం శ్రీరామ జన్మభూమి అయోధ్య అక్షింతలు పంపీణీలో భక్తులు ఘనంగా స్వాగతం పలుకుతున్నారని అక్షింతలు పంపిణీ కమిటీ పేర్కొన్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీరామ జన్మభూమి ఖ్యాతిని పెంచేందుకు హైందవధర్మం పెంపొందించే దిశగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలపిఆరు. ఈ కార్యక్రంమలో పింగళి శ్రీనివాసరావు, కమలాకర్‌బాబు, సాంబశివరావు, చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ వెంకటరావమ్మ, రజిత తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అక్షితల పంపిణీ

**కోదాడ రూరల్, జనవరి 8 ప్రభాతవార్త**
అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక గుంటి రఘునాధస్వామి దేవాలయంలో అయోధ్య రామమందిరం నుండి పూజిత అక్షింతల పూజా కార్యక్రమం, నయానగర్‌లో గడప గడపకు అక్షింతల పంపిణీని నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో మద్యాహ్నం 12:29 గంటలకు ఐదు దీపాలు వెలిగించి అక్షింతలను తలపై

## మామునూరుపేట చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా




**ఎర్రుపాలెం,జనవరి 8, ప్రభాతవార్త :**
మామునూరుపేట చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటకు డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు జిల్లా టూరిజం అధికారి సుమన్ అధ్యక్షతన పర్యాటక శాఖ, ఇరిగేషన్ అదికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, మారాబత్తుల మోహన్‌రావు, యరమల శ్రీనివాస్‌రెడ్డి, శీలం వెంకట్రాంరెడ్డి, షేక్ జానీభాష, గంగారపు కృష్ణారావు, గంగారపు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవం




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఏసీ ప్రాంగణంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి106 ఏ 2024 8వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ అత్యంత వైభవంగా జరిగింది. 106ఏ గవర్నర్ గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వరనంయలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ వి.ఎన్ సిల్వర్ స్టార్ కెసిజిఎఫ్ ఆగిరి వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే జిల్లాలోని 47 క్లబ్బుల హోదాలో ఉన్న ఐఈసీ, ఐపీసీ, ఆర్‌సీ, ఆర్ఎస్, జెడ్‌సీ ఆల్, డీస్టిక్ట్ ఆఫీసర్స్‌లు, వాసవి క్లబ్ సభ్యులు, పుర ప్రముఖులు అందరూ పాల్గొని ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా అత్యంత వైభవంగా అందరి సహకారంతో నిర్వహించుకోవడం జరిగింది. క్యాబినెట్ సెక్రటరీగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ట్రెజరర్‌గా మాశెట్టి వరప్రసాద్, వైస్ గవర్నర్‌గా దారా నరసింహారావు, ఐపీసీ డిస్ట్రిక్ట్ ఇంచార్జి, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ, క్యాబినెట్ జాయింట్ ట్రేజారర్, జడ్‌సీ, ఆర్ఎస్, డిపిఓ క్లబ్, పిఎస్‌టిలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారమే “వార్త” పత్రిక లక్ష్యం



**చింతకాని,జనవరి 8, ప్రభాతవార్త :**
నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారమే వార్త పత్రిక లక్ష్యమని తహాశీల్దార్ అనంతుల రమేష్ సోమవారం పేర్కొన్నారు. 2024నూతన సంవత్సరానికి సంబందించిన వర్తా దినపత్రిక ముద్రించిన క్యాలెండర్‌ను తహాశీల్దార్ కార్యాలయంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రమేష్ మాట్లాడుతూ.... అవినీతి అక్రమాలను బట్టబయలు చేస్తూ వార్తా పత్రిక ప్రజాధరణ కలిగి ఉన్నదని ఆయన అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పాటుపడుతున్న వార్త పత్రిక రాబోయే రోజుల్లో మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు, ఎస్సై రాజేందర్, ఈవోఆర్డీ మల్లేల రవీంద్రప్రసాద్, ఐకెపి ఏపీఎం తిరుమలరావు, డిప్యూటీ తహాశీల్దార్ వీరభద్రంనాయక్, ఆర్ఐ ఉష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు జిల్లా జూనియర్ జట్ల ఎంపిక

**కోదాడ రూరల్, జనవరి 8 ప్రభాతవార్త**
ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరగబోయే 49వ జూనియర్ కబడ్డి పోటీలకు సూర్యాపేట జిల్లా కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటల స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామచంద్రగౌడ్, నామా నర్సింహరావులు తెలిపారు.




## ఎస్పీని కలిసిన కోనేరు చిన్ని

కొత్తగూడెం, జనవరి 8 - (ప్రభాతవార్త):



జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్‌రాజును సోమవారం ఆయన కార్యాలయంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట బీఆరఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

కొత్తగూడెం, జనవరి 8 - (ప్రభాతవార్త):



సింగరేణి సంస్థ నూతన సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్‌ను లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి తమ అభినందనలు తెలిపారు. గిరిజన ముద్దుబిడ్డ సింగరేణి సంస్థలో అత్యున్నతమైన పదవి సీఎండీగా బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. గుగులోత్ మోహన్ నాయక్, నందు నాయక్, కుశ నాయక్, రాందాస్ రాథోడ్‌లు పాల్గొన్నారు.

## రామాలయంలో దీపోత్సవం

చుంచుపల్లి, జనవరి 8 - (ప్రభాతవార్త):



మండలంలోని గౌతంపూర్ ఆలయంలో దీపోత్స వం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు. అహర్నిశలు శ్రమిస్తూ భక్తులకు, కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటు కమిటీ సభ్యులు సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, కుమారస్వామి, గువ్వల వెంకటేశ్వర్లు, ఈ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఘనంగా కలశశోభాయాత్ర

పాల్వంచ, జనవరి 8 - (ప్రభాతవార్త):



పాల్వంచలోని కేటీపీఎస్ ఏ కాలనీలో శ్రీరామజన్మభూమి తీర్ధ క్షేత్ర అక్షితల పంపిణీ కలశ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. రంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం చేశారు. రామ భక్తులు శ్రీనివాసరావు, గడ్డం నవ్యశ్రీ, గడ్డం కావ్యశ్రీ, విజయనిర్మల, జ్యోతి, మాడే అరుణ, సరోజని,ఇ ఉమావాసవి, దుర్గ, కాలం పద్మ, రమాదేవి, చిరుతాని రమాదేవి, దాసరి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు పెండ్యాల

జూలూరుపాడు, జనవరి 8 - (ప్రభాతవార్త):



జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజును రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడు పెండ్యాల విజయభాస్కర్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి ప్రసాదంతో పాటు బొకేను అందజేశారు. భద్రాచలం ఏఎస్పీగా పనిచేసి విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసుకొని ప్రజల మన్ననలు పొందారని, పదోన్నతిపై వెళ్లిన ఆయన తిరిగి జిల్లా ఎస్పీగా రావడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం డీఎస్పీ రెహమాన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీని కలిసిన శ్యాంకుమార్

కొత్తగూడెం క్రైం, జనవరి 8 - (ప్రభాతవార్త):



జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిరుదురాజు రోహిత్‌రాజును జిల్లా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ ఫోరం జిల్లా చైర్మన్ పూదరి శ్యాంకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. మొక్కను అందజేసి సన్మానించారు. ఉజ్జీవరావు, కంకణాల రాజుల రాజు పాల్గొన్నారు.

## న్యాయవాది ముకుంద్‌రాజ్ మృతికి సంతాపం

కొత్తగూడెం లీగల్, జనవరి 8 - (ప్రభాతవార్త):

కొత్తగూడెం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తగిరేకర్ ముకుంద్‌రాజ్ (63) సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం న్యాయవాదులు సంతాపం తెలిపారు. కొత్తగూడెంలోని వివిధ కోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు అందరూ ఉదయం జిల్లా కోర్టు హాల్‌లో సమావేశమై ముకుంద్‌రాజ్‌కు సంతాపం ప్రకటించారు. అనంతరం ఆయన మృతదేహాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్‌లు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో జడ్జిలు శ్యాంశ్రీ, భానుమతి, రామారావు, సుచరిత, బార్ సభ్యులు దుంద్ర రమేష్,రావిలాల రామారావు, సాహు సంతోష్‌లాల్, పిట్టల రామారావు, యుగంధర్‌లు ఉన్నారు.



## వికసిత్ భారత్‌కు విశేష స్పందన: కేవీ రంగాకిరణ్

లక్ష్మీదేవిపల్లి, జనవరి 8 - (ప్రభాతవార్త):




వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమం మండలంలోని రేగళ్ల పెద్దతండాలో జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారాన్ని గ్రామ ప్రజలతో కలిసి వీక్షించారు. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం కోసం దేశ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం సామాన్యునికి భద్రత సంక్షేమమే లక్ష్యంగా, అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, ఉజ్వల యోజన పతకం ద్వారా కోట్లాది మంది మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఉచిత వైద్య సదుపాయాన్ని నరేంద్రమోడీ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు అధికారి శరత్, మాజీ జెడ్పీటీసీ రాంకోటి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జల్లారపు శ్రీనివాస్, ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, చింతలచెర్వు శ్రీనివాసరావు, పైడిపాటి రవీందర్, పల్లపు సాయిరాంలు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన కూరా శ్రీధర్

లక్ష్మీదేవిపల్లి, జనవరి 8 - (ప్రభాతవార్త):



జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బిరుదురాజు రోహిత్‌రాజును డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఖమ్మం జోన్ ప్రెసిడెంట్ కూరా శ్రీధర్ మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో పాండమిక్ కాలంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ట్రస్టు సేవలు ఎలా ఉన్నాయి అని ఆయన ఆప్యాయంగా పలకరించారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పాల్వంచ, జనవరి 8 - (ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో వీజీఆర్ డయాబెటీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవాడ వారు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనపర్చారు. ప్రతీ తరగతి నుంచి మొదటి మూడు స్థానాలను గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలియేశారు. మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, హైస్కూల్ కో ఆర్డినేటర్ వెంకటేష్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## పాత పాల్వంచలో ఘనంగా అయ్యప్పల మహాపడిపూజ

పాల్వంచ, జనవరి 8 - (ప్రభాతవార్త):



పాత పాల్వంచలోని గడియకట్ట ప్రాంతంలో ఉన్న ఆర్అండ్‌బీ ఉద్యోగి గుగులోత్ మంగ్యా నాయక్ కుమారులు జయదీప్, సందీప్, సాయిదీప్‌ల ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజను నిర్వహించారు. ఆదివారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమాలను పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, దేవస్థాన కమిటీ సభ్యులు బండెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, ఎన్‌వీ చారీ, పాశం నాసరయ్య, గండు భరత్, స్వీట్ మేజిక్ దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలి

## - సమస్యలపై కలెక్టర్‌కు

## వినతి పత్రం ఇచ్చిన కామేష్



**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారినా వ్యవస్థలో వేల్లూనుకుపోయి ఉన్న అవినీతి, అక్రమాలను రూపుమాపలేకపోతున్నామని బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్లుగా విద్య ఒక వ్యాపారంగా అవలంభిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లను మూసివేసే చర్యలకు గత పాలకులు శ్రీకారం చుట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం 2009ని జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలని, కానీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలల్లో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే విద్యాహక్కు చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, సందెల సందీప్‌లు పాల్గొన్నారు.




## మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**ములకలపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎంపీటీసీ మడకం విజయ, సర్పంచ్ కుంజా నాగమణిలు సోమవారం ప్రారంభించారు. ఈ మండల స్థాయి టోర్నమెంట్‌లో క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి రూ.12వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, మూడవ బహుమతి రూ.8వేలు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా క్రీడలనుద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు పేటేటి నర్సింహారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినం సందర్భంలో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, కీడ్రలతో క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. పార్టీలతో సంబంధంలేకుండా యువత పాల్గొని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు. నాయకులు అడపా అప్పారావు, బాల అప్పారావు, కొప్పుల రాంబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోరంపెల్లి చెన్నారావు, సీతాయిగూడెం సర్పంచ్ సుధీర్, టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా రాజేష్, మడకం శ్రీను, రవి, నర్సింహారావు, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బలరాం నాయక్‌ను కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, ప్రభుత్వం కేటాయించిన ప్రతీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ పదవికి వన్నె తెచ్చిన అధికారి బలరాం నాయక్ అని ప్రశంసించారు. కార్మికుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అభివృద్దికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మోరె రమేష్, టీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, మసూద్, మాదా శ్రీరాములు, కౌన్సిలర్ బండారు రుక్మాంగదర్‌లు పాల్గొన్నారు.



## సీఎండీని కలిసిన డైరెక్టర్లు, జీఎంలు

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలో నూతన సీఎండీగా బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా కొత్తగూడెం విచ్చేసిన సీఎండీ బలరాంను సింగరేణి డైరెక్టర్లు ర్యాద పూర్వకంగా కలిశారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు అన్ని శాఖల జీఎంలు, అధికారులు, సీఎంవోఏఐ అధికారులు, రాజకీయ నాయకులు, యూనియన్ నాయకులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ అసోసియేషన్ సభ్యులు, సేవా సభ్యులు కలిసి పుష్పగుచ్చాలు అందించారు. తమ అభినందనలు తెలిపారు.

## ముమ్మరంగా ప్రజాపాలన ధరఖాస్తుల ఆన్‌లైన్

**చుంచుపల్లి, జనవరి 8 - ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన అభయహస్తం ధరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియను సోమవారం నుంచి ముమ్మరంగా చేపట్టారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ ఈ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా డేటా ఎంట్రీ చేస్తున్నట్లు చెప్పారు.

# నిజాలను నిర్భయంగా రాస్తున్న ఏకైక పత్రిక 'వార్తా'

## - పోటీ ప్రపంచంలో వార్త

## పత్రికకు తిరుగులేదు

## - నూతన సంవత్సర క్యాలెండర్‌ను

## ఆవిష్కరించిన జెడ్పీ చైర్మన్ కంచర్ల

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:**



నిజాలను వెలికితీసి నిర్భయంగా బహిర్గతం చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా 'వార్తా' తెలుగు దినపత్రిక పనిచేస్తుందని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. 2024 నూతన సంవత్సరం సందర్భంగా వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వార్తా పత్రికకు



తిరుగులేదని అన్నారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, సామాన్య ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెస్తూ వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా వార్తా పత్రిక యాజమాన్యానికి, విలేఖరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్తా పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, టౌన్ రిపోర్టర్ రాము పాల్గొన్నారు. అదే విధంగా బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ చేతుల మీదుగా వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, సందెల సందీప్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు కొత్తగూడెంలోని తన నివాసంలో టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి కనుకుంట్ల కుమార్ చేతుల మీదుగా వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తాను కూడా ప్రతీ రోజు వార్తా పత్రిక చదువుతానని, నిష్పక్షపాతంగా కథనాలు వస్తున్నాయని, ప్రజల పక్షాన తన కలంతో మంచి పోరాటం చేస్తున్న పత్రికను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్తా పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, టౌన్ రిపోర్టర్ రాము పాల్గొన్నారు.



## సింగరేణి సీఎండీ, నూతన

## ఎస్పీలను కలిసిన కంచర్ల

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:**





సింగరేణి సంస్థలో నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్‌ను, జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్‌రాజులను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. వారివారి కార్యాలయాల్లో కలిసి పుష్పగుచ్చాలు అందించారు. శాలువాలు కప్పి సత్కరించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పాలిటెక్నిక్ కాలేజీలో చట్టాలపై అవగాహన సదస్సు**

**- పాల్గొన్న డీఎస్పీ రెహమాన్, సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య**





**కొత్తగూడెం క్రైం, జనవరి 8 - ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ రెహమాన్, సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్యలు అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు టూటౌన్ పరిధిలోని కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెపానవరు. విద్యార్థి దశలోనే విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ క్రైం, మానవ అక్రమ రవాణాల అంశాలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్‌కు, ఈమెయిల్‌కు వచ్చే మెసేజ్‌లు పట్ల ఏదైనా సోషల్ మీడియాకు సమాచారానికైనా వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ జితేందర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉద్యోగులను అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:** ఆదివారం రామవరం సాధన గ్రౌండ్స్‌లో జరిగిన స్నేహపూర్వక క్రికెట్ పోటీలో పాల్గొని విజేతగా నిలిచిన కలెక్టర్ పేషీ, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తుది పోరులో విజేతగా నిలిచిన కలెక్టర్ పేషీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిరోజు విధి నిర్వహణలో బిజీగా ఉండే సిబ్బంది ఉల్లాసంగా ఒకరోజు గడపటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కెప్టెన్లు విక్రం, దినేష్, నవీన్, గణేష్ పాల్గొన్నారు.

## సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కార్యాలయం ఏర్పాటు

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:**





ఎంతో విలువైన భూ రికార్డులను అత్యంత భద్రతగా భద్రపర్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నా రు. సోమవారం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కార్యాలయంలో వంద సంవత్సరాల భూ రికార్డులు భద్రపర్చేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిని ప్రారంభించారు. చాలా విలువైన రికార్డులను, అత్యంత భద్రంగా భద్రపర్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఏడీ కుసుమకుమారి పాల్గొన్నారు.



## జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, జనవరి 8 - ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బిరుదురాజు రోహిత్‌రాజు సోమవారం మర్యాద పూర్వకంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. తాను బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

## కేంద్ర సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం



**చండ్రుగొండ, జనవరి 8 - ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై వికసిత్ భారతం పేరుతో ప్రచారం నిర్వహించారు. మండలంలోని దామరచర్ల, సీతాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో సోమవారం కరపత్రాలు పంచుతు ప్రచారం చేశారు. ఎస్‌బీహెచ్ బ్యాంకు, ఏపీజీవీబీ మేనేజర్, బ్రాంచి తపాలా కార్యాలయం అధికారులు, సిబ్బంది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ రఘురాం, ఏపీజీవీబీ మ ఏనేజర్ రవికుమార్, ఐకేపీ ఏపీఎం సంతోష్, నవీన్, పవన్, శ్రీనివాసరావు, కౌశిక్, సీసీ రాజేందర్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన హోంగార్డులు



**కొత్తగూడెం క్రైం, జనవరి 8 - ప్రభాతవార్త:** జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిరుదురాజు రోహిత్‌రాజును జిల్లా హోంగార్డు అసోసియేషన్ తరపున సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. హోంగార్డుల తరపున అభినందనలు తెలిపారు. హోంగార్డుల గురించి పలు విషయాలు స్వయంగా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఆఫీసర్లు అందరూ తమ విధి నిర్వహణలో ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విజయబాబు, హోంగార్డు ఆర్ఐ నరసింహారావు, అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు ప్రయాణం సురక్షితం

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :** బస్సు ప్రయాణం సురక్షితమని మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు మహాలక్ష్మీ పథకంలో భాగంగా పెద్ద సంఖ్యలో బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళలు తమ ఆధార్ లేదా ఓటర్ ఐడీ వంటి కార్డులు చూపించి జీరో టికెట్ తీసు కుని ఉచితంగా బస్సుల్లో ప్రయాణించవచ్చు ఆయన తెలిపారు.

## గిరిజనులకు ఇప్పపువ్వు మొక్కలు పంపిణీ

**భద్రాచలం ప్రభాతవార్త:** మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనులకు ఇప్పపువ్వు సేకరణ ద్వారా జీవనోపాధి పెంపొందించుకొని జీవించడానికి ఇప్పపువ్వు మొక్కలను పంపిణీ చేసి అంతరించిపోతున్న ఇప్పపువ్వు సేకరణలు మరల గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఇప్పపువ్వు మొక్కలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలో ఇప్ప చెట్టు ద్వారా వచ్చే ఇప్పపువ్వు శ్రీరాముడికి అతి ప్రీతిపాత్రమైందని ఇప్పపువ్వు రాముల వారి ప్రసాదంలో కూడా వినియోగిస్తారని, ఇప్పు పువ్వు ద్వారా గిరిజనులు మూడు నెలల పాటు జీవనోపాధి పొందుతారని, అలాగే ఇప్పపువ్వుఉ సేకరణ చేసిన తర్వాత వాటిని ఎండబెట్టి జీసీసీకి విక్రయించి గిరిజనులు ఆర్థిక స్వలంబన దిశగా అడుగుల వేస్తారని, అలాగే గిరిజనులు ఇప్పపువ్వు ద్వారా ఇప్పనూనె కూడా తీస్తారని, ఇప్పనూనె వలన దీర్ఘకాలిక రోగాలకు ఉపయోగిస్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ నరసింహారావు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## 1,30,592 దరఖాస్తులు ఆన్‌లైన్

**కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త:** జిల్లాలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్రామసభల్లో 3,33,225 దరఖాస్తులు రాగా సోమవారం వరకు 1,30,592 దరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. మిగిలిన దరఖాస్తులను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు.

## పినపాక నియోజకవర్గంలో 2,00,198 ఓటర్లు

**-డ్రాఫ్ట్ ఓటర్ల జాబిత ప్రకటించిన మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :** పినపాక(110) నియోజకవర్గం(ఎస్టీ) డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా సోమవారం మణుగూరు తహసీల్దార్, సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రాఘవరెడ్డి ప్రకటించారు. పినపాక నియోజకవర్గంలో మొత్తం 2,00,198 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. మొత్తం 2,00,198 మంది ఓటర్లలో పురుషులు 98,611 మంది, మహిళలు 1,01,583 మంది, ట్రాన్స్‌జెండర్లు నలుగురు ఉన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా మహిళా ఓటర్లు ఉన్నారు. ఆళ్లపల్లిలో 8,809, అశ్వాపురంలో 32,442, బూర్గంపాడులో 49,075, గుండాలలో 12,822, కరకగూడెంలో 12,688, మణుగూరులో 57,822, పినపాకలో 26,540 మంది ఓటర్లు ఉండగా అత్యధికంగా ఓటర్లు మణుగూరు మండలంలోఉండగా అతి తక్కువ ఓటర్లు ఆళ్లపల్లి మండలంలో ఉన్నారు.

## ఎస్పీని కలిసిన ఉద్యమకారులు



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 8 - ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిరుదురాజు రోహిత్‌రాజును 1969 తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు వి.శాంతిరాం, చింతలచెర్వు గెర్షోమ్‌లు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. తెలంగాణ ఉద్యమంలో తాము చేసిన పోరాటాలను వివరించారు.

# భద్రాచలంలో ఘనంగా ఇగ్నైట్ ఫెస్ట్

**-ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే బాలబాలికలను చదివించాలి**
**-భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**
**-పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలుగులోకి వస్తుంది**
**-ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**







**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థలో సోమవారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ స్టేట్ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోస్-2024 ప్రోగ్రాం ఘనంగా ప్రారంభమైంది. సోమ, మంగళ, బుధవారాల్లో ఈ ఇగ్నైట్ ఫెస్ట్ సాగనుంది. తొలిరోజు నిర్వహించిన ఇగ్నైట్ ఫెస్ట్ ప్రారంభ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత ఎమ్మెల్యే, ప్రాజెక్టు అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ప్రోగ్రాంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గిరి బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో తమ పిల్లలు చదివేలా పేరెంట్స్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చక్కని విద్య అందుతుందని వెల్లడించారు. బాల బాలికలు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ఆ లక్ష్యాన్ని చేదించే వరకు విశ్రమించరాదని తెలిపారు. గిరి బిడ్డలు విద్యతోపాటు ఆటపాటల్లో రాణించడం సంతోషకరమన్నారు. విద్యతో రాణించడం ద్వారా ఉన్నత అవకాశాలు కలుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. బాల బాలికల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఇటువంటి ఇగ్నైట్ ఫెస్ట్ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గిరిజన బాల బాలికలు విద్యలో రాణించేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం పెద్ద ఎత్తున అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతూనే ఏదైనా సాధ్యమని తెలిపారు. ఇగ్నైట్ ఫెస్ట్‌లో పాల్గొనే బాల బాలికలకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభ పాటవాలు ఈ ఇగ్నైట్ ఫెస్ట్‌లో ప్రదర్శించి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రోగ్రామ్స్ బాలబాలికలకు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. అనంతరం గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ ఏసీఏడీ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గిరిజన గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలకు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతోందని ఆయన అన్నారు. గురుకులాల్లో విద్యారంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు బాల బాలికలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని వెల్లడించారు. తద్వారా ఎంతోమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతరంగాల్లో స్థిరపడుతున్నారని తెలిపారు. అనంతరం గిరిజన గురుకులాల ఓఎస్డీ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇగ్నైట్ ఫెస్ట్ బాలబాలికలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్‌లో 57 ఈవెంట్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలు సాగుతాయని వెల్లడించారు. విద్యార్థుల మేధోసంపత్తికి ఈ పోటీలు నిదర్శనంగా నిలుస్తాయని తెలిపారు. యూత్ పార్లమెంట్ ఓపెన్ సెట్టింగ్ గదిని ఎమ్మెల్యే, పీవోలు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన యూత్ పార్లమెంట్‌ను ఎంతగానో మెచ్చుకున్నారు. సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఓఎస్డీ, సీఈ ఎస్.సుమలత, భద్రాచలం ఐటీడీఏ గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి టి.వెంకటేశ్వర రాజు, వరంగల్ ఆర్‌సిఓడిఎస్ వెంకన్న, మహబూబ్‌నగర్ ఆర్‌సిఓకే నాగార్జున, మహబూబాబాద్ ఆర్‌సిఓపి అగస్టీన్, నల్గొండ ఆర్‌సిఓకే లక్ష్మయ్య, ఆదిలాబాద్ ఆర్‌సిఓవి గంగాధర్, మెదక్ ఆర్‌సిఓ సంపత్ కుమార్, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.13లక్షల విలువ గల 42.5 కేజీల గంజాయి పట్టివేత

**-వివరాలు వెల్లడించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు**



**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా అబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కరం చంద్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించగా ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 42.5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. ఎండు గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు సోమవారం భద్రాచలం ఎక్సైజ్ చెక్ పోస్ట్ దగ్గర వాహన తనిఖీలు జరుపుతుండగా ఒక బజాజ్ డోమినర్ బండి మీద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారిని నిలువరించి తనిఖీ చేయగా వారి వద్ద 42.5 కేజీల ఎండు గంజాయి పట్టుబడింది. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతానికి చెందిన తన్నీరు మోహన్‌రావు, కుంచాల సాయికుమార్ అను ఇద్దరు ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతం డొంకారియ నందు గుర్తు తెలియన వ్యక్తి దగ్గర ఎండు గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ తరలించి అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారని వారిని అరెస్ట్ చేసి వారు తరలిస్తున్న ఎండు గంజాయిని, రవాణాకు వాడిన బండిని, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నట్లు, స్వాధీనం చేసుకున్న వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.13 లక్షల వరకు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ గౌతమ్ సిబ్బంది హబీబ్ పాషా, రామకృష్ణ గౌడ్, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్ పాల్గొన్నారు.




## అర్జిదారుల దరఖాస్తులకు అధికారులు పరిష్కారం చూపాలి


**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం,జనవరి 8, ప్రభాతవార్త ః**
పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జిల్లా అదికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే లో పలు సమస్యలను సంబంధించి అర్జీదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించి తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంకు చెందిన గుడిమెట్ల కన్యాకుమారికి సర్వే నెం. 178/యులో 0.0650ఎకరాలు మిస్సింగ్ సర్వే నెం.కు సంబందించి చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మార్కపూడి నాగేశ్వరరావుకు సర్వే నెం. 237/అ/3,లో 0.37గుంటలు, 237/6/4/2/2లో 0.0950గుంటల సక్సెషన్‌కు సంబంధించి కల్లూరు మండలం రఘునాథగూడెంకు చెందిన మారీదు సీతారామవమ్మకు సర్వే నెం. 46/ఆ/2/2లో 0.19గుంటల సక్సెషన్ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారం చూపి ఉత్తర్వు ప్రతులను జారీచేశారు. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంకు చెందిన రైతులు తమ చేలకు కరెంటు కనెక్షన్ ఇప్పించగలనని, 30డీడీలు తీసి చెల్లింపులకు సిద్దంగా ఉన్నామని తమకు కరెంటు ఇప్పించగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్యకై విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరుకు సూచించారు. పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయబడలేదని అట్టి భూమికి రైతుబంధు కూడా రావడం లేదని తనకు పట్టాదారు పుస్తకము, రైతుబంధు ఇప్పించగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహాశీల్దారు ఆదేశించారు. కూసుమంచికి చెందిన షేక్ గోరేమియా తాను హోటల్ వ్యాపారం చేసుకొని జీవిస్తున్నానని తన హోటల్ వద్ద గల పెద్దమోరీ ద్వారా బస్టాండ్ నుండి వచ్చే మురుగునీటిని మోరీ ద్వారా వదలడం ద్వారా దుర్వాసనతో ఉండలేకపోవడం జరుగుతుందని అట్టి సమస్యను పరిశీలించి తనకు న్యాయం చేయాలని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం కూసుమంచి ఎంపీడీవోను ఆదేశించారు. ఖమ్మం నగరం ధంసలాపురం కొత్తకాలనీకి చెందిన సోమనబోయిన రజిత తాను డిగ్రీ చదువుకొని కంప్యూటర్ పీజీ, డిప్లొమా చేసి యున్నానని తాను ఒంటరి మహిళనని తనకు మీ సేవా కేంద్రంకు అనుమతి ఇప్పించగలరని, పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంకు చెందిన జోనేబోయిన అన్నపూర్ణ మీ సేవా కేంద్రంకు అనుమతించగలరని సమర్పించిన ధరఖాస్తులను తగు చర్య నిమిత్తం ఈ డిస్ట్రిక్ మేనేజర్‌కు సూచించారు. గ్రీవెన్సడే లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్‌సింగ్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఆర్‌డీఓ గణేష్, వివిధ శాఖల జిఆలన అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం ప్రభాతవార్త:**
ఐటీడీఏ ద్వారా ప్రశేవపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో మారుమూల ప్రాంతాల నుంచి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంట నే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధకారులకు పంపుతూ అర్హు లైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రతి యూనిట్ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజ న కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ఓ సురేష్ బాబు, డిటిఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, డిఈ హరీష్, మేనేజర్ ఆదినారాయణ, నాగ భూషణ ం, కృష్ణార్జునరావ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# రజక వనభోజన మహోత్సవం

-ప్రతి రంగంలో రజకులు ఎదగాలి

-మణుగూరు మండల రజక కుటుంబాల ఐక్య వేదిక నాయకులు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :
మణుగూరు మండల రజక కుటుంబాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక సమ్మక్క సారలమ్మ ఆలయం తోగ్గూడెం గ్రామం వద్ద వనభోజన మహోత్సవం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి అక్కడి నుండి సమ్మక్క సారలమ్మ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రజకుల కుల దైవం మడేల్ మాచయ్య చిత్రపటానికి పూల మాల వేసి పూజించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి రజకులు ప్రతి రంగంలో ఎదగాలని ఐక్య వేదిక నాయకులు పిలుపు ఇచ్చారు. మండలంలోని రజక కుటుంబ సభ్యులు తరలి వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు కలిసి వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించి పలు తీర్మాణాలు చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనిచ రజక వృత్తిదారులకు జీవన భృతి అందించాలని, టూ వీలర్, ఫోర్ వీలర్, సోలార్ విద్యుత్ కలిగిన ఇస్త్రీ బండ్లను ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటపల్లి వేణుగోపాల్, రాపర్తి శ్రీహరి, పున్నం ఉమామహేశ్వరరావు, పి.సాంబ శివరాజు, అక్కినపల్లి సత్యనారాయణ, ముజాకర్, బ్రహ్మతేజ, సతీష్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన సందీప్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :



జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను సోమవారం పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసి ఎంపీడీవో కె.చంద్రమౌళి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :



జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌ను సోమవారం కలెక్టరేట్‌లో మణుగూరు ఎంపీడీవో కె.చంద్రమౌళి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెకుముఖి సైన్స్ సంబురాలు పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :



మణుగూరు జెడ్పీ కో ఎడ్యూకేషన్ హై స్కూల్ నందు మణుగూరు ఎంఈవో వీరస్వామి, ప్రధానోపాధ్యాయురాలు ఎం.నాగశ్రీ చేతుల మీదుగా చెకుముఖి సైన్స్ సంబురాల వాల్ పోస్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 19న పాఠశాల స్థాయి, 27న మండల స్థాయి, ఫిబ్రవరి 9,10,11 తేదీల్లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కారం సీతారాములు, ఎస్కే మీరాహుస్సేన్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులందర్థులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో చెకుముఖి టాలెంట్ టెస్ట్ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, విజయలక్ష్మి, కృష్ణమూర్తి, పద్మ, నరేష్, రవికుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గొడుగులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 8 :
మణుగూరు పట్టణం నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మడిపెల్లి రాంబాబు, గంగపూరి వాణిలకు ఎండా వాన నుండి రక్షణ కోసం గొడుగులు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, గాజుల రమేష్‌కుమార్, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, జనవరి 8 :



మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ అన్నారు. ఆయన సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ పర్యవేక్షణలో సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అతికించుకోవాలని సూచించారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, ఇన్స్యూరెన్స్ తప్పనిసరిగా వాహన తనిఖీల్లో భాగంగా పోలీసులు అడిగినప్పుడు చూపించాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా అన్ని ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు వేయించినట్లు తెలిపారు.

## పేదవారికి సేవ చేయడం అదృష్టంగా భావించాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



పేదవారికి సేవ చేయడం అదృష్టంగా భావించాలని మణుగూరు డివిజన్ కెమిస్ట్, డ్రగిస్టు అసోసియేషన్ నాయకులు అన్నారు. కరకగూడెం మండలం మోతె, నర్సంపేట గ్రామాలలో ఇటీవల విధ్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దొడ్డి సూర్యం,మెంతని శంకర్ చెందిన పూరిళ్లు దగ్ధంకాగా విషయం తెలుసుకున్న మణుగూరు డివిజన్ కెమిస్ట్,డ్రగిస్టు అసోసియేషన్ కరకగూడెం మండల కెమిస్ట్,డ్రగిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాధితులకు 50 కేజీల బియ్యం,నిత్యావరాలు,దుస్తులు,4 వేల రూపాయలు నగదు అందజేశారు. నాగేశ్వరరావు, సోందుపాషా. మస్తన్, దొరబాబు, ప్రసాద్, రాజు తధితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పల్టీ వ్యక్తి మృతి

పినపాక ప్రభాతవార్త :
దమ్ము చక్రాల ట్రాక్టర్ పల్టీ కొట్టి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో వెంకటేశ్వరపురం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పొలంలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు తిరగలపడి వెంకటరావు పేట గ్రామానికి చెందిన డ్రైవర్ మునిగల బాస్కర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి తండ్రి మునిగల రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అనంతరం మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మణుగూరు ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

అశ్వాపురం,జనవరి08,ప్రభాతవార్త.



శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ద్వారా అయోధ్య నుండి వచ్చిన శ్రీ సీతారామచంద్రస్వామి అక్షింతలను శనివారం మేళతాళాలతో ఊరేగింపుగా మల్లెలమడుగులోని ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నుండి సోమవారం వరకు మహిళలు గ్రూపులుగా విడిపోయి మల్లెలమడుగులోని ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో మధ్యాహ్నం 12.30గంటలకు జరిగే శ్రీ బలరాముని విగ్రహా ప్రతిష్ట అనంతరం శిరస్సుపై వుంచుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అదేరోజు సాయంత్రం ఇంటిముందు ఐదు దీపాలను వెలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళాభక్తులు మాట్లాడుతూ మల్లెలమడుగులోని రేగా కాలనీ మినహా గ్రామమంతా అక్షింతలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రేగా కాలనీవాసులకు మంగళవారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి తెడ్డు శాంతమ్మ సర్గం సుభద్ర వేల్పుల విజయ సర్గం వెంకటమ్మ రాగం పవిత్ర రొయ్యల శారద మానాది కళ్యాణి గండ్యాల సుస్మిత కుంట పుష్పాంజలి పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా ఎస్పీని కలసిన దోసపాటి సోదరులు

అశ్వాపురం,జనవరి08,ప్రభాతవార్త.
భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రోహిత్‌రాజును సోమవారం కొత్తగూడెంలోని ఆయన కార్యాలయంలో దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్లు దోసపాటి పిచ్చేశ్వరరావు దోసపాటి రాము కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి సోదరులతో పాటు బజాజ్ షోరూమ్ యజమాని ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అక్రమ రిజ్ట్రిసేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## పగడాల నాగరాజు అతని బినామీ దారులపై కేసులు నమోదు చేయాలి...

## ఇంటిపై సర్వహక్కులు కలిగిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి...

### విలేకరుల సమావేశంలో బాధితులు

ఖమ్మం,జనవరి 8, ప్రభాతవార్త :

ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ బోడేపూడి స్థూపం సమీపంలో గల ఇంటి విషయంలో కోర్టు నుండి స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దౌర్జన్యంగా ఇంట్లో ఉంటున్న వారిపై కఠిన చర్యలు తీసూోవాలని గోలి బానుకుమార్ జిల్లా అధికారులను కోరారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుకుమార్ మాట్లాడుతూ.... 1990లో గట్టయ్య సెంబర్‌లో 15-16-152గల ఇంటిని మా అన్నయ్య గోలి విశ్వనాధం, అతని భార్య గ్రేసమ్మ జూన్ 2, 1990న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి పిల్లలు లేనందున తమ్ముడునైన నా కూతురు చైతన్యకు చెందినట్లుగా ఆ ఇంటిని వారు ఏప్రిల్ 6, 2015న వీలునామా రాశారు. అక్టోబర్ 17, 2015 అన్నయ్య విశ్వనాధం చనిపోయారు. విశ్వనాథం చనిపోక ముందే 3సంవత్సరాల క్రితమే మా వదిన గ్రేసమ్మ వదిలేసి వెళ్ళిపోయి చిలకలూరిపేటలో ఉంటుంది. అన్నయ్య చనిపోయిన తర్వాత ఆస్తికోసం వచ్చిన గ్రేసమ్మతో గొడవ జరిగితే కోర్టు మాకు అనుకూలంగా స్టే ఆర్డర్ ఇచ్చింది. గ్రేసమ్మ



చిలకలూరిపేటకు చెందిన తన మేనల్లుడు రేపాకుల రత్నరాజుతో వచ్చి అక్రమ పద్దతిలో శ్రీహరిబాబు పేరుమీద ఆ ఇంటిని డమ్మీ రిజిస్ట్రేషన్ చేయించుకుని, మరలా దానిని ఖమ్మంకు చెందిన పగడాల నాగరాజుకు రూ. 36,20లక్షలకు అమ్మినట్లు వ్రాసుకున్నారు. నాగరాజు ఆ ఇంటిని అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, ఇంట్లో ఉంటున్న చైనత్యను బలవంతంగా గేంటేసి తన బినామీ ఎస్కే అబ్బాస్‌ను ఆ ఇంట్లో కిరాయికి ఉంచుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై సీపీ, కలెక్టర్, పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదని, పగడాల నాగరాజు అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటిని ఆక్రమించుకునేందుకు అధికార పార్టీ అండదండలతో కుటీల రాజకీయాలు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. నాగరాజు, అతని బినామీ అబ్బాస్పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నేత ముస్తాఫా పై ఉన్న రౌడీషీట్‌ను హైకోర్టు కొట్టి వేయడం జరిగిందని, అయినా కూడా కొందరు వ్యక్తులు ముస్తఫాను రౌడీ షేటర్ అంటూ విమర్శించే వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా రౌడీ షీటర్ అంటూ వ్యాఖ్యానిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వాడపల్లి వెంకటేశ్వరరావు, నక్క సుమన్, యోహాన్, సుభాని, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడిపై అత్యాచారయత్నం కేసు నమోదు

## -పరారీలో నిందితుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన ఒక యువతిపై ఆదివారం రాత్రి అత్యాచారయత్నానికి పాల్పడిన చర్ల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన రామ్‌కుమార్ అనే యువకుడిపై దుమ్ముగూడెం పోలీసులు సోమవారం పలు సెక్షన్‌ల క్రింద నిందితుడిపై కేసు నమోదు చేశారు. దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన ఒక యువతి వద్దకు వరుసకు అన్నయ్య అయిన చర్ల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన రామ్‌కుమార్ అనే యువకుడు ఆమె ఇంటి వద్దకు వచ్చి పెద్దనల్లబెల్లిలో అన్నప్రసన్న వేడుక ఉంది, అక్కడిక వెళ్దామని తీసుకువెళ్ళి చిన్న నల్లబెల్లి సెంటర్ వద్ద తన స్నేహితుడిని నలుగురిని అదే ఆటోలో ఎక్కించుకున్నాడు. అలాగే మరో చోట నా ఫ్రెండ్స్ ఉన్నారని చెప్పి ఆటోను పెద్ద బండిరేవు గ్రామం వైపు తిప్పగా నేను రాను అని ఆ యువతి చెప్పగా వినకుండా ఆటోను పెద్ద బండిరేవు గ్రామంకు కొంతదూరం తీసుకుని వెళ్ళి ఆటోను రోడ్డు మీద ఆపి ఆమెను కిందకు దిగమని చెప్పాడు. ఆమె దానికి నిరాకరించడంతో చెయ్యి పట్టుకుని బయటకు లాగి రోడ్డు పక్కన ఆడవిలోకి లాక్కుని వెళ్ళడానికి రాంకుమార్ ప్రయత్నించాడని, పక్కనే ఉన్న నలుగురు అతని స్నేహితులు మందలించినా వినకుండా అడ్డు వస్తే మిమ్మల్ని చంపుతా అని బెదిరించి అతను అడవిలోనికి లాక్కుని వెళ్ళాడు. నా కోరిక తీర్చు అంటూ యువతి నోరు మూసి గొంతు పట్టుకుని ప్రయత్నించగా అతడిని నెట్టి వేసి అడవిలోనికి రోడ్డు మీదకు వచ్చింది. అదే సమయంలో ములకనాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వారిని చూసి రాంకుమార్ అక్కడి నుండి పారిపోయాడు. బాధిత యువతి ద్విచక్రవాహనదారుల సహాయం కోరింది. అనంతరం బాధిత యువతి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా రాంకుమార్‌పై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసినట్లు సీఐ దోమల రమేష్ తెలిపారు. ఇదిలా ఉండగా జరిగిన సంఘటన గురించి సోషల్ మీడియాలో గ్యాంగ్ రేప్‌గా వస్తున్న వార్తల్లో నిజం లేదని దుమ్ముగూడెం సీఐ తెలిపారు.

## టీటీడీ దైనందిని జిల్లా ఎస్పీకి అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తిరుమల తిరుపతి దేవస్థానములకు చెందిన 2024 దైనందిని, కాలమానిలను భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌కు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి సోమవారం అందజేశారు. కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ టీటీడీకి చెందిన దైనందిని, కాలమానిని అందజేశారు. టీటీడీకి చెందిన దైనందిని అందించినందుకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సదస్సు

పాల్వంచ, జనవరి 8 - ప్రభాతవార్త:

ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమశాఖ జిల్లా ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా శిక్షణను స్థానిక కమ్యూనిటీ హాల్ రాహుల్‌గాంధీ నగర్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక సీడీపీవో కనకదుర్గ హాజరై మాట్లాడారు. మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే 3వ అతిపెద్ద నేరంగా ఉందని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలని, ప్రతీ అంగన్‌వాడీ టీచర్ తమ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులపై అవగాహన పెంచుకొని అందరినీ అప్రమత్తం చేఉయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ అంబర్‌సింగ్, టీచర్లు సంఘం నాయకులు పద్మ, సీడీపీవోలు పాల్గొన్నారు.

## అయోధ్య నుండి వచ్చిన అక్షితలు అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అయోధ్య నుండి వచ్చిన దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయానికి వచ్చిన అక్షింతలను ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు సోమవారం దుమ్ముగూడెం పోలీసులకు అందజేశారు. దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, ఎస్సై గణేష్, సీఆర్‌పీఎఫ్ 141-ఏ బెటాలియన్ డీఎస్పీలకు అందజేశారు. అలాగే అయోధ్య అక్షింతలను గ్రామస్తులకు కూడా అందించినట్లు ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు తెలిపారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన రోశిరెడ్డి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి.రోహిత్ రాజ్‌ని మర్యాదపూర్వకంగా భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు రోశిరెడ్డి, నరసింహారావు కలిసారు.శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## యువత క్రీడా స్ఫూర్తే నిజమైన దేశభక్తి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్.మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో క్లాసిక్ జిమ్ సౌజన్యంతో జిల్లా స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పవర్ లిఫ్టింగ్ స్టేట్ సెక్రటరీ జోసఫ్, తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ సుజిత్ కుమార్, సాట్ పవర్ లిఫ్టింగ్ కోచ్ ప్రవీణ్ కుమార్, ఖమ్మం డిస్ట్రిక్ పవర్ లిఫ్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్‌కే.గౌస్‌పాషా, క్లాసిక్ జిమ్ ప్రొపరేటర్ సిహెచ్.నైన జోరే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ నగర్ గ్రంధాలయం చైర్మన్ ఆశ్రిఫ్, టూ టౌన్ సిఐ స్వామిలు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడా స్ఫూర్తే స్ఫూర్తితో నిజమైన దేశభక్తి, నేటి యువత క్రీడారంగంలోకి మారాలి, అప్పుడే నిజమైన దేశభఖ్తి వెలుగులోకి వస్తుందని, యువత చెడు వ్యసనాలకు దూరం కావడానికి వాళ్ళ ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయమన్నారు. గత సంవత్సరంలో జరిగిన ఆసియాలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటిన వి.మల్లికా ఇక్కడ వారు కావడం ఎంతో గౌరవకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నగీనా చౌదరి, జెసే కృష్ణ, వి.మల్లేశం, శ్యామ్, జయప్రసాద్, రాజేశ్వరి, వి.దుర్గన్, సిఎస్ నాగరాజు, కే.కృష్ణారావు, సుదికర్, ప్రవీణ్ కుమార్, సుజాత, సతీష్, ఆసిఫ్, నవీన్, గౌతమ్, హర్షత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు వరించడం పట్ల హర్షం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



డిస్ట్రిక్ట్ 106ఏ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాయల ఈశ్వరికి వైశ్య లైమ్ లైట్స్ మోస్ట్ పాపులర్ ఉమెన్ అవార్డు, ఎడ్యుకేషన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు క్యాబినెట్ మినిష్టర్ సీతక్క చేతుల మీదుగా దామోదర్ మినిస్టర్ చేతుల మీదుగా ఫిలింనగర్ హైదరాబాద్ జెఆర్‌సి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు ఇవ్వడం జరిగింది. రెండు అవార్డులు కూడా ఒక్కరికే రావడం చాలా ఆనందదాయకం ఇద్దరు మినిస్టర్ల చేతి మీదుగా అవార్డు తీసుకున్న రాయల ఈశ్వరిని సాయి గణేష్ నగర్, ఖమ్మం వారి ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. క్లబ్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ రాయపూడి ఫణి రాజ్‌కుమార్, సెక్రటరీ బిజ్జాల విశ్వనాధం, జెసీ తెలుకుంట్ల ఓంకార్, కేబినెట్ ట్రెజరర్ బూర్ల పుల్లా రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమి పూజ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ పూజారి మోహన్‌రావు, స్థలదాత కొడాలి లోకేష్‌బాబు చేతులమీదుగా పూజలు నిర్వహించారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి అయితే గ్రామపంచాయతీలోని ప్రజలకు సేవలు అందుబాటులోకి వస్తాయని, పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రోహిణి, కాలువ పూర్ణయ్య, దామెర్ల శ్రీనివాసరావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

దమ్మపేట, జనవరి 8 (ప్రభాతవార్త): తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తహశీల్దార్ ముజాహిద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలు వాగ్దానం చేసిన ప్రకారం రైతులకు రైతు భరోసా ప్రకారం రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేయాలని, యాసంగి పంటకు ఒక్కొక్క ఎకరానికి



రూ.7500లు వెంటనే ఇవ్వాలని, తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, భూమాత ధరణి వెబ్‌సైట్‌లో లోపాలను సరిచేసి వాస్తవంగా సాగు చేసుకుంటున్న అర్హత కలిగిన రైతులందరికి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి వారికి పెట్టుబడి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దొడ్డ లక్ష్మీనారాయణ, కొలికపోగు శ్రీనివాసరావు, మోటేపల్లి ధర్మయ్య, మోరంపూడి తులసి ప్రసాద్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## వేగవంతంగా ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు



దమ్మపేట ఏజెన్సీ,జనవరి 08, (ప్రభాతవార్త): ప్రజాపాలనలో గ్రామ సభల ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని ఎంపిడివో నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఎంపిడివో ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైన తరువాత గత సంవత్సరం డిసెంబర్ 28వ తేదీ నుండి 2024 జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల ద్వారా ప్రజల నుండి 19351 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశానుసారం ప్రభుత్వ వెబ్ సైట్‌లో నమోదు ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఈ నమోదు ప్రక్రియను 30 కంప్యూటర్ల ద్వారా గత 2 రోజుల నుండి రాత్రి పగలు పని చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తెలిపిన విధంగా ఈనెల 17వ తేదీలోగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## రావులపల్లి రాంప్రసాద్ ఔదార్యం

### -సీపీఐ నేత బల్లా సాయికుమార్ కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం



భద్రాచలం, (ప్రభాతవార్త : భద్రాచలం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ మరోసారి ఆయన పెద్ద మనస్సును,దాతృత్వాన్ని చాటుకున్నారు. గతంలో తాను సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా పనిచేసిన సమయంలో తన అనుచరుడిగా సీపీఐ పార్టీలో కొనసాగిన బల్లా సాయికుమార్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందిన విషయం విధితమే. కాగా సోమవారం బల్లా సాయికుమార్ తండ్రి వెంకటరమణమూర్తి బీఆర్ఎస్ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ చేతులమీదుగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ .. రావులపల్లి రాంప్రసాద్ తనను నమ్ముకున్న వారికి కష్టకాలంలో అండగా ఉంటారని మరోసారి రుజువైందని కితాబు నిచ్చారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

అనంతగిరి, జనవరి 8 (ప్రభాతవార్త: మండల పరిధిలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌పి మేక నాగేశ్వర రావు, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియా, డ్రగ్స్, మత్తు మందులు, గంజాయి నిషేదంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, టోల్‌ఫ్రీ నెంబర్, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, షీ టీమ్స్, మహిళల భద్రత, పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం, చెడు వ్యసనాల గురించి పోలీస్ కళా బృందాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ అనిల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ అజయ్‌కుమార్, కుంభం శ్రీను, ప్రతాప్‌రెడ్డి, రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నడిగూడెం, జనవరి 8 (ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను సోమవారం నడిగూడెంలో ఆవిష్కరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించి మాట్లాడారు. డైరీ, క్యాలెండర్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, కోశాధికారి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షుడు అప్పారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, హరీష్, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు చేయూత



ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో సఖి జాతీయ మహిళా మండలి గట్టయ్య సెంటర్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో 5 నిరుపేద కుటుంబాలకు రైస్ నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ముస్తఫా నగర్‌కు చెందిన హార్ట్ పేషెంట్ షేక్ అన్వర్ బాషకు, పల్లెగూడెం పంచాయతీ ఖమ్మం రూరల్ మండలానికి చెందిన సుందరికి, పాండురంగాపురంకు చెందిన ధనలక్ష్మికి, ధ్వంసలాపురం కాలనీకి చెందిన హార్ట్ పేషెంట్ గోపికి, రమణ గుట్టకు చెందిన స్వప్నకి రైస్, నిత్యవసర వస్తువులు అందజేశారు. జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఇప్పటికే 81 కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. స్టేట్ కోఆర్డినేటర్ షేక్ షకీనా బేగం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కో ఆర్గినేటర్ మంచిగంటి నాగమణి, నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య, నేషనల్ కో కన్వీనర్ కనకంటి నాగమణి, నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ అడపా శ్రావణి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోయ శ్రీలత, నేషనల్ జాయింట్ సెక్రటరీ అనికా గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని బాల అక్షితలను ఇంటింటికి పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని 25, 26వ డివిజన్‌లో రిక్కా బజార్ మేదర్ బజార్ నుంచి అంబా భవాని ముత్యాలమ్మ గుడి సెంటర్ నుంచి సుగ్గల వారి తోట నుంచి రంగాచారి హాస్పిటల్ నుంచి రామాలయం వరకు అయోధ్య శ్రీ రామచంద్రుని బాలాక్షింతలు డివిజన్ ప్రజలతో శోభాయమానంగా ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీరాముని బాల అక్షితలను ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని, శ్రీరాముని ప్రతిష్ఠరంతరము కుటుంబ సమేతంగా శిరస్సున ధరించాలని, అదేవిధంగా రామాలయ ప్రతిష్ఠ రోజున ప్రతి ఇంట 5 దీపాలు వెలిగించాలని, ఇంటి ముందు రెండు దీపాలు దేవుని వద్ద రెండు దీపాలు, తులసి కోట వద్ద ఒక దీపం నుంచి స్వాభిమానం చాటాలని ప్రజలను కోరారు. భవ్యమైన రామ మందిర నిర్మాణము చేపట్టిన అయోధ్య ట్రస్ట్‌కు తెలియజేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదగా సాధుసంతవుల సన్నిధిలో శ్రీరాముని ప్రతిష్ఠ జరగటం మన హిందూ జాతికి గర్వకారణమని తెలియజేశారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు శ్రీనివాసరావు, పాపని నాగ, ఆకుల మురళి, భవసార అధ్యక్షులు గోజే శ్రీనివాసరావు, అంబా భవాని చైర్మన్ కోటి శ్రీను, మందిర చైర్మన్ గుజ్జర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

-

## ఎటిఎ క్యాలెండర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట అర్బన్, జనవరి 8 (ప్రభాతవార్త: ఆదివాసి టీచర్స్ అసోసియేషన్(ఎటిఎ) ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక ఎస్‌టిఓ కార్యాలయ ప్రాంగణంలో ఎస్‌టిఓ రజియా సుల్తానా చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించి పలువురికి పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ఎటిఎ సంఘ సమావేశంలో అధ్యక్షుడు కోర్స రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం ఎటిఎ పనిచేస్తుందని అన్నారు. నిలిచిపోయిన ఉపాధ్యాయ ప్రమోషన్‌లు మరియు బదిలీల ప్రక్రియను కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో పద్దం రాము, తాటి శ్రీనివాస్, సున్నం ప్రసాద్, నాగరాజు, రాజేష్, పద్దం శ్రీను, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనిని సత్కరించిన యార్లగడ్డ




దమ్మపేట, జనవరి 8, (ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుని సిపిఐ దమ్మపేట మండల సమితి తరపున యార్లగడ్డ భాస్కరరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పోరాటాల పురిటి గడ్డ అయిన కొత్తగూడెం నియోజకవర్గం నుండి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని 20వేల పై చిలుకు మెజార్టీతో గెలిచారు. ఈ క్రమంలో ఆయను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు తంగెళ్ళమూడి శివకృష్ణ, సహాయ కార్యదర్శి సంకుపాక ధర్మ, ఎస్‌కె జాన్‌బీ, నక్క నాగమణి తదితరులు ఉన్నారు.




# అయోధ్య రాముని అక్షింతలు పంచిన భక్తులు



వైరా,జనవరి08,ప్రభాతవార్త:
వైరా కోదండ రామాలయంకు అయోధ్య నుండి రాములు వారి అఓఇంతలు మూడో తారీఖున చేరుకున్నాయి. రాష్ట్ర స్వయం సేవక సంఘం, వికాస తరంగిణి కోదండ రామాలయం కమిటీ ఆధ్వరనయంలో అయోధ్య రాముని మందిరం నుంచి తీసుకొచ్చిన అక్షింతలను గత ఐదు రోజులుగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నందు ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. అందులో భాగంగా ఆదివారం 5వ వార్డు నందు గల సాయిబాబా మందిరం రోడ్డు సాయినగర్‌లో ఇంటింటికి వెళ్లి శ్రీరాములు వారి అక్షింతలను దేవాలయం ఫొటోను భక్తులకు అందించారు. శ్రీరామ జయ రామ జయారామ్ జైజై రామ అంటూ అక్షింతలను ఇంటికి వచ్చి ఇచ్చిన భక్తులకు దండం పెడుతూ సాంప్రదాయ పద్ధతి వస్త్రధారణతో వచ్చిన భక్తులకు స్వాగతం పలికారు. 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ



అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను గత నాలుగు రోజులుగా ఇంటింటికి జట్టుగా విడిపోయి అందించామని తెలిపారు. భక్తులు ఇంటి వదనద జనవరి22 తారీఖు వరకు



ప్రతిరోజు శ్రీరామ జయరామ జయ జయ రామ తారక రామ మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ పూజించాలని భక్తులకు తెలిపామని సోమవారం ఉదయం 9గంటల నుండి వికాస తరంగిణి రాష్ట్ర స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలను అందించామని సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగా వాసవి, మిట్టపల్లి మహాలక్ష్మి, మిట్టపల్లి మంజుల, మిట్టపల్లి రాజ్యలక్షినమ, వజినేపల్లి సునీత, రాయల అన్నపూర్ణ, అనుమోలు కుమారి, భారతి, జానకి, జ్యోతి,శ్రావణి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రేణుకాచౌదరి



వైరా,జనవరి08,ప్రభాతవార్త:
వైరా టిపిసిసి కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ప్రచార కమిటీ కోకన్వీనర్ కట్ల రంగారావు ముద్రించిన నూతన సంవత్సరం కాంగ్రేస్‌పార్టీ క్యాలెండర్‌ను కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రేస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులను కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు గెలిపించడంలో కష్టపడి కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో తీసుకొని వచ్చారని, 2024 సంవత్సరంలోజిల్లాలోని ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వార్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులను కూడా అదే రీతిలో గెలిపించి కేంద్రంలో కూడా కాంగ్రేస్ పార్టీని అధికారులు తీసుకురావాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, నంద్రు నాగరాజు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి సన్మానం



వైరా,జనవరి08,ప్రభాతవార్త:
వ్యక్తుల వలన వృత్తులకి న్యాయం జరగడం మంచి విషయమని, వృత్తి వలన వ్యక్తికిపేరు రావడం సరైన పద్ధతి కాదని వైరా మున్సిపాల్ చైర్‌పర్సన్ సూతకాని జైపాల్ పేర్కొనాననరు. తన హయాంలో ఐదు సంవత్సరాల రెండు నెలల కాలంలో ఉన్నతపాఠశాలను చాలాచక్కగా తీర్చిదిద్ది పాఠశాలకు అనేక సౌకర్యాలు కలినపంచి పాఠశాలను జిల్లాలో మంచి స్థానంలో నిలబెట్టిన వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి పదోన్నతిపై బనిగెళ్లపాడు ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా వెళ్లిన సందర్భంగా సోమవారం వైరా మున్సిపాలిటీలో చైర్మన్ చేతుల మీదుగా శాలువా కప్పిసత్కరించారు. రంగారెడ్డి మరెన్నో ఉద్యోగ ఉన్నతులు పొఒందాలని ఆకాంక్షిస్తూవారువారి కుటుంబంసంతోషంతో, ఆరోగ్యంతో ఉంటూవెళ్లి పాఠశాలలో కూడా చక్కని పనితీరరుతో గ్రామస్థులు , తల్లిదండ్రులు మనసులను గెలుచుకుంటారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ప్రజాప్రతినిధులతో, ఊరి ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉన్నప్పుడేపరిపాలనా దక్షత కలవాడని అంటామని, ఇటువంటి లక్షణాలు రంగారెడ్డిలో పుష్కలంగా ఉన్నాయని, వీరిని చూసి ఇతరులను నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వరప్రసాదరావు, పెనుగొండ ఉపేందర్‌రావు, షఫి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 40శాతం పైగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు నమోదు


### ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో, ఎమ్మార్వో



కారేపల్లి, జనవరి 8,, ప్రభాతవార్త :
సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 6గ్యారంటీల స్కీంకు సంబందించి ఇటీవల జరిగిన ప్రజా పాలన గ్రామ సభల్లో సేకరించిన ధరఖాస్తుల్లో 40శాతం పైగా సోమవారం వరకు డేటా నమోదు ప్రక్రియ పూర్తయిందని మండల తహాశీల్దార్ వంకాయలపాటి సురేష్‌కుమార్, ఎంపీడీవో ఎన్ చంద్రశేఖర్లు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న డేటా నమోదు ప్రక్రియను సోమవారం పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. అభయహస్తం ధరఖాస్తుల డేటా ప్రక్రియలో ఆపరేటర్లు చిన్న తప్పు కూడా చేయకుండా ఆన్‌లైన్ ప్రక్రియలు నిర్వహించాలని అన్నారు. మండలంలోని 41 గ్రామపంచాయితీలకు సంబంధించి 40మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లతో 2షిఫ్ట్‌ల పద్దతిలో ఆన్‌లైన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటికీ సుమారు 50శాతం ఎంట్రీలను పూర్తి చేశామన్నారు. ప్రజాపాలన ధరఖాస్తులు 23000రాగ 5గ్యారంటీలకు సంబంధించిన ధరఖాస్తులు 19196వచ్చాయని, తెల్ల కాగితంపై ఇతర సమస్యలపై ధరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య 3804 మంది ఉన్నారన్నారు. ప్రజా పాలన గ్రామ సభలను కొన్ని కారణాలతో ధరఖాస్తు చేసుకుందామనుకునే ప్రజుల ఏవరైనా ఉంటే ఆయా పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి ప్రభ/త్వ కళాశాలకు అందజేయొచ్చని ఎంపీడీవో తెలిపారు.

## పట్టభద్రుల ఓటు హక్కుపై ధరఖాస్తు చేసుకోండి

కారేపల్లి,జనవరి 8, ప్రభాతవార్త :



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు హక్కు నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ సోమవారం పేర్కొన్నారు. తన నివాసంలో టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాసరావుతో ఆయన కలిసి మాట్లాడుతూ.... ఫిబ్రవరి 6వ తేదీ లోపు ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పట్టభద్రుల ఓటు నమోదు కోసం ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ ఓటు నమోదు కొరకు 2020 నవంబర్ లోపు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ అర్హులని, ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న సంబంధిత పత్రాలను బూత్ లెవల్ అధికారికి అందజేయాలని అన్నారు.

## ఐహాస్పిటల్ టీషర్ట్స్ ఆవిష్కరణ




వైరా,జనవరి08,ప్రభాతవార్త:
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈనెల27,28 బాంబాలో జరిగే స్వచ్ఛంద సంస్థల కాన్ఫిరెన్స్‌లో వైరాలో ఉన్నలయన్స్ ఐ హాస్పిటల్ ప్రదర్శన కోసం నూతనంగా లయన్స్ ఐ హాస్పిటల్ టీషర్ట్స్ ఓపెనింగ్ చేశారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ బాంబేలో జరిగే కాన్ఫిరెన్స్ కోసం లయన్స్ ఐ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు పాల్గొంటారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైరాలో 10న ఐపిఎల్ క్రికెట్ పోటీలు



వైరా,జనవరి08,ప్రభాతవార్త:
రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ వైరా వారి ఆధ్వర్యంలో సంక్రాంగి పండుగ సందర్భంగా వైరా పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం ఎదురుగా ఉన్నఖాళీ స్థలంలో 10వ తారీఖున దయం పది గంటలకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా వైపిఎల్ ఓపెన్ క్రికెట్‌పోటీలు ప్రారంభించబడతాయని మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ఓప్రకటనలో తెలిపారు. అదేవిధంగా క్రికెట్ పోటీలకు సంబంధించి కరపత్రం విడుదల చేసి ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని,అ లాగే యువత ఈ క్రీడా పోటీల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రథమ బహుమతిగా రూ.20116లు, ద్వితీయ బహుమతిగా రూ.15116లు, తృతీయబహుమతిగా రూ.10116లు, అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. కావున అత్యధిక క్రీడాభిమానులు, క్రీడా ప్రోత్సాహకులు కార్యక్ర మానికి హాజరు కావాలని విజ్ఞప్తిచేశారు. ఎంట్రీలకు 86391774884, 8179464294, 9063683939 అనేనెంబర్లను సంప్రదదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ టౌన్ నాయకులు మిట్టపల్లి నాగి, దార్నరాజశేఖర్, సయ్యద్ అన్వర్, వైరా నియో జకవర్గ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, వైరా నియోజక వర్గ ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షులు బొల్లం గోపిచంద్, పఠాన్ జాన్‌పాషా, వడ్లమాని నిఖిల్, బండారుతిరుపతిరావు, జీవన్, రామిశెట్టి విజయ్, బత్తుల సాయి, కనపర్తి నోయిల్, నంద్రు వజ్రం, తోట ఉపేంద్ర పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కాంగ్రేస్ నేతలు

కారేపల్లి,జనవరి 8, ప్రభాతవార్త :
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము వెంకన్న తల్లి ఆకు మంచమ్మ (90) సంవత్సరాలు మృతి చెందడంతో సోమవారం కాంగ్రేస్ నేతలు అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఇంటింటికి అయోధ్య రాముని తలంబ్రాలు

*తల్లాడ, జనవరి 8, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో గల శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరుని స్వామి ఆలయంలో సోమవారం అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను పూజ చేయించి, దేవాలయంలో భక్తులు రామ భజన చేసి, అక్షింతలను ఊరేగింపుగా పురవీధుల్లో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శేషగిరిరావు, గ్రామ పెద్దలు నంబూరి నారాయణరావు, నేరెళ్ళ చిన్నస్వామి, దూపాటి భద్రరాజు, కేతేపల్లి భాస్కర్‌రావు, సరికొండ శ్రీనివాస రాజు, రాయల నరసింహారావు, బొడ్డు రామ లక్ష్మణ్, దగ్గుల నారాయణరెడ్డి, మొక్కా బసవయ్య, లగడపాటి నెహ్రూ, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, భద్రారెడ్డి, జివిఆర్, గుండ్ల వెంకటి, తేళ్ళూరి రఘు, కొమ్మినేని రామయ్య, చింతోటి పిచ్చయ్య, వేమిశెట్టి పార్థసారథి, పోరంకి



కృష్ణ కుమారి, తాటికొండ పుష్పవతి, దూపాటి శేషు కుమారి, చింతోటి రవీంద్ర, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఓబి కార్మికులకు న్యాయం చేయండి

### సింగరేణిలో స్థానికులకే ఎక్కువ అవకాశం కల్పించండి

### సింగరేణి పీవోతో చర్చించిన ఎమ్మెల్యే డా.రాఘమయి

*సత్తుపల్లి,జనవరి 08, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనులలో ఓబి కాంట్రాక్టు పనులు చేస్తున్న జీకెఆర్ ఓసీ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత కొన్ని నెలల నుండి రావాల్సి న జీవితాలు, పీఎఫ్‌లు చె ల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాలు పస్తులుండాల్సి వస్తుందని, రోడ్డెక్కారు. ఈ కంపెనీలో దాదాపు 700 మంది కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్నారు.వీందరికీ గత 3 నెలల నుండి జీతాలు మరియు 8 నెలల నుండి పీఎఫ్ ఇవ్వకుండా ప్రైవేటు కంపెనీ యాజమాన్యం నానా అవస్థలు పెడుతుందని గత కొన్ని రోజులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ కాంట్రాక్టు పద్దతిలో పనులు చేసేందుకు వరిస్సా, ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రాలతో పాటు మన ప్రాంతాలకు చెందిన వారు కూడా కొంత మంది పనులు చేస్తున్నారు. కార్మికులకు రావాల్సిన బకాయిల కోసం



కార్మికులు ఆందోళన చేస్తున్న సమాచాం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ సోమవారం జేవీఆర్ ఓసీ కార్యాలయానికి చేరుకున్నారు. జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఉన్న కిష్టారం పీవో ఎంవి. నర్సి ంహారావును కార్మికులకు సమస్యలగురించి ఎమ్మెల్యే రాఘమయి అడిగి తెలుసుకున్నారు. కార్మికులు చేసే ఆందోళన, వారికి రావాల్సి న జీతాలు, పీఎఫ్‌లు ప్రైవేటు కంపెనీ ఇ వ్వడం లేదనే విషయం వాస్తవమేనని, వారు డిసెంబర్ నుండి ఓబి పనులు నిలుపుదల చేశారని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇక్కడ జరుగుతున్నటువంటి పనుల, ఆ పనులు చేపట్టే కార్మికులు ఎంత



మంది ఉన్నారు. లోకల్ వారు ఎంత మంది ? , నాన్ లోకల్ వరు ఎంత మంది ఉన్నారని, ఇక్కడ పనిచేసే లారీలు కూడా లోకల్‌వా , నాన్ లోకల్‌వా అని సంబంధిత వివరాలు అందజేయాలని ఎమ్మెల్యే పీవోను కోరారు. ఆందోళన చేస్తున్న కార్మికులకు వారం రోజులలో రావ్సా న జీతాలు, పీఎఫ్‌లు వచ్చే విధంగా సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకొనివారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి కోరారు. సింగరేణిలో ఉద్యోగాలుకానీ, లారీల ట్రాన్స్ పోర్టు, మరే ఇతర విషయాలైనా కూడా లోకల్‌వారికే ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే రాఘమయి సింగరేణి అధికారులకు సూచించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్‌ను కలిసిన సిపిఐ, ఏఐటియుసి నాయకులు

సత్తుపల్లి,జనవరి 08, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసి పెడుతున్నటువంటి కార్మికులకు గత ఐదు నెలల నుండి చెల్లించాల్సి న బిల్లులు 5 నెలల నుండి చెల్లించడం లేదని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌ను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటియుసి జిల్లా నాయకులు నిమ్మటూరి రామకృష్ణలు సోమవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. విద్యార్థులకు వండి పెడుతున్నటువంటి కోడిగుడ్లు, కూరగాయల



ధరలు విపరీతంగా పెరగడంతో మెను చార్జీలను కూడా పెంచాలని, గత ప్రభుత్వం హయాంలో కూడా ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని, ప్రస్తుతం నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైనా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పట్టించుకోని పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం సీనియర్ వర్కర్లకు రూ. 2 వేలు గౌరవ వేతనం పెంచి ఇవ్వలేదని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫెస్టోలో రూ. 10 వేలు గౌవర వేతనం ఇస్తామని చెప్పినట్లుగా తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు మరియు విద్యాశాఖాధికారికి సిపిఐ నాయకులు దండు ఆదినారారాయణ, ఏఐటియుసి నాయకులు నిమ్మటూరి రామకృష్ణలు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్లు మహదేవి మహాలక్ష్మి, కుంట వెంకమ్మ, అనసూయ, పూసి సీత, తాళ్లూరి లక్ష్మి, వెంకటమ్మ, మరియమ్మ, రాజ్యలక్ష్మి, క నకమ్మ, వెంకటలక్ష్మి,ఝాన్సీ, విజయలక్ష్మి, చిట్టెమ్మలు పాల్గొన్నారు. .

## మంత్రి పొంగులేటిని కలిసిన కల్లూరు మండల వాసులు

*కల్లూరు, జనవరి 8, ప్రభాతవార్త*

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కల్లూరు మండల వాసులు సోమవారం హైద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని గనియతండా, సంధ్యతండా, హనుమతండ, కస్టోడియన్ భూముల వివరాలను సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమతండా సర్పంచ్ ధరావత్ మోహన్, బాణోతు రాంబాబు, ఆయా గ్రామాల పాలకవర్గం, రవికుమార్, చందు, లాల్‌సింగ్, శివాజి ప్రాద్ తదితరులు పాల్గొన్నారు.






## 8 వేలకు పైగా ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేశాం

### - తహశీల్దార్ రవికుమార్

*తల్లాడ, జనవరి 8, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో అభయహస్తం, ఆరు గ్యారెంటీలలో భాగంగా తల్లాడ మండలంలో 8 వేలకు పైగా దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామని తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తల్లాడ మండల వ్యాప్తంగా ప్రజాపాలనలో 19,758 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 36 మంది కంప్యూటర్‌ఆపరేటర్లు ఆన్‌లైన్ చేస్తున్నారని తహశీల్దార్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశాల మేరకు సకాలంలోనే పూర్తి చేస్తామన్నారు. ప్రజాపాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తులను నిశ్చితంగా పరిశీలించి ఆపరేటర్లు ఆన్‌లైన్ చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. గడువులోపే ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తిచేస్తామని ఈ సందర్భంగా తహశీల్దార్ తెలిపారు.

## శాఖాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యం



*తల్లాడ, జనవరి 8, ప్రభాతవార్త*

శాఖాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ధ్యానయోగ పిరమిడ్ కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శాఖాహారం తీసుకోవడం వలన ఎటువంటి రోగాలకు తావు లేకుండా ఆరోగ్యంగా, బలిష్టంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శోభారాణి, నాయకులు మారెళ్ళ మల్లిఖార్జునరావు, పొన్నం కృష్ణయ్య, తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, తుమ్మలపల్లి రమేష్, స్థల దాత శాందివులు, ఆపతి రామారావు, గుమ్మ వలరాజు, మారెళ్ళ వెంకటయ్య, దుగ్గిని గోపయ్య, ధాన్య మాస్టర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించాలి



*తల్లాడ, జనవరి 8, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి అధ్యక్షులు బి. రామారావు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వేణుగోపాల్ తదితరులు సోమవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సంఘ సభ్యుడైన యస్. వెంకట ప్రసాద్‌ను డ్రైవర్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు జి. నాగరాజు, ఎస్‌కె సోందు (ఇంతియాజ్), జిల్లా కోశాధికారి ఎస్‌వి. ప్రసాద్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ఎల్. గంగన్న, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాములు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి



**మునగాల, జనవరి 8 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండడంతో పాటు హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని అయోధ్య రామ మందిర నిర్మాణ కమిటీ మెంబర్, శ్రీ కోటిలింగ మహా శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివ స్వామి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం పాటుపడాలన్నారు. సామాజిక కార్యకర్త వేమూరి సత్య నారాయణ, రమాదేవి దంపతులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ దంపతులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానించారు. అన్యాక్రాంతం అయిన దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా చూడాలని వేమూరి సత్యనారాయణ కోరగా అన్యాక్రాంతమైన దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో న్యాయనిపుణులత రిటైర్డ్ జడ్జిలతో సీనియర్ న్యాయవాదులు 12 మందితో ఒక కమిటీ వేశామని త్వరలో తెలంగాణలో కూడా ఆజాద్ హింద్ బోర్డుతో ఒక కమిటీవేసి ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రికి వినతిపత్రాలు అందించి దేవాలయ భూములు దేవాలయాలకే చెందేలా కృషి చేస్తామన్నారు. మండల ప్రజల సుఖసంతోషాల కోసం త్వరలో ఆశ్రమంలో తన ఆశ్రమం నుండి వేదపండితులతో మహా మృత్యుంజయ హోమం నిర్వహిస్తామని తెలిపారు. ఎక్కడ హిందూ ధర్మం గాడి తప్పుతుందో అక్కడ తమ పోరాటం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకటనర్సయ్య, ఇడుకుళ్ల చెన్నకేశవరావు, ఎడాలి శ్రీనివాసరావు, రవి, నరేష్, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, అరుణ, పందిరి నాగిరెడ్డి, వెంకట్రావ్, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు బహుదొడ్డి రామారావు



**మునగాల, జనవరి 8 ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, ఉమ్మడి హుజూర్‌నగర్ డివిజన్ రైతు సంఘం అధ్యక్షుడు, సింగిల్‌విండో చైర్మన్, కొక్కిరేణి గ్రామ సర్పంచ్‌గా సుదీర్ఘకాలం సేవలందించి కమ్యూనిస్టు విలువల కోసం కడవరకు పనిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు బహుదొడ్డి రామారావు అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొక్కిరేణి గ్రామంలో బహుదొడ్డి రామారావు 20వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితుడై ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. మునగాల పరగణాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో, జమిందారీ వ్యతిరేక పోరాటం, బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలోనూ పోరాడా రన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, మిట్టగణుపుల ముత్యాలు, వట్టెపు సైదులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, నిడిగొండ శంభయ్య, ఇంటూరు హుస్సేన్, ముల్కలపల్లి నాగరాజు, మామిడి గురుమూర్తి, కామళ్ల అరుణ, నందిగామ జాని, ఝాన్సీ, కత్తి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే



**అనంతగిరి, జనవరి 8 ప్రభాతవార్త**

మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయా లన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారం తో నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. రానున్న సమావేశాల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక సమస్యలన్నింటిని పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ లెక్చరర్స్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బిజే విద్యాసాగర్ చేతుల మీదుగా టీజీజెఎల్‌ఏ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బిజే విద్యాసాగర్, టీజీజెఎల్‌ఏ సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వినోద్‌బాబు, సెక్రటరీ డి.శ్రీనివాసరావు, రేవతి లక్ష్మీ, ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్‌కె అక్బర్‌పాషా, కళాశాల సీనియర్ అధ్యాపకురాలు డి.రాణి, లైబ్రెరియన్ ఎం.గోపాలకృష్ణ, అధ్యాపకులు ఎం.లాలయ్య, ఎండి రషీద్, ఎల్.రాజేశ్వరి, కౌసర్‌సుల్తాన్, పి.వెంకటరత్నం, డి.జ్యోతి పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గోపాల్‌రెడ్డి కలిసి పూలమాల వేసి శాలువాతో సీఎం రేవంత్‌రెడ్డిని ఘనంగా సత్కరించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేత రాంరెడ్డి చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయండి



**నేలకొండపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

ఇళ్ళు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి డిమాండ్ చేసారు. సోమవారం వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్కను ఆమె మర్యాద పూర్వకంగా కల్సి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్ చేయాలని కోరుతూఆమె వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్ మల్టిపుల్ రేగూరి హనుమంతరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడుగా శేషగిరిరావు ఎన్నిక




**నేలకొండపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడుగా మాటూరి శేషగిరిరావు, కోశాధికారిగా గెల్లా సత్యం ఎన్నికైనారు. సోమవారం ఖమ్మంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆవరణ నందు నేలకొండపల్లికి చెందిన వివిద వాసవి క్లబ్‌ల నూతన కమిటీల కార్యవర్గంల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు అధ్యక్షులుగా వల్లభు పరిమళ, కార్యదర్శిగా కనమర్లపూడి అలేఖ్య, కోశాధికారిగా మాసన, వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడుగా నాగేశ్వరరావు, శ్రీకన్యకాపరమేశ్వరి రాజేశ్వరపురం క్లబ్ అధ్యక్షులుగా అత్తులూరి నాగలక్ష్మి, కోశాధికారిగా అత్తులూరి సందీప్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ ఆగిరి వెంకటేష్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్ మల్టిపుల్ రేగూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నెమలిపురిలో దారావత్ భాషా విగ్రహా ఆష్కరణ

**కామేపల్లి, జనవరి 8 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ దారావత్ భాషానాయక్ విగ్రహా ఆష్కరణను వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యేకోరం కనకయ్య, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతీ దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం, జనవరి 8 - ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఎండార్స్ చేశారు. సారపాక గ్రామం బూర్గంపాడు మండలానికి చెందిన పూజారి శ్రీదేవి, పాల్వంచ మండలం జయమ్మ, వికలాంగుల కాలనీకి చెందిన నాగరాజు, రెబానా, వెంకటేశ్వర్లు, టేకులపల్లి మండలం శంభునిగూడెం గ్రామానికి చెందిన సనప కృష్ణవేణి, అశ్వారావుపేట మండలం బబ్బు వారిగూడెంకు చెందిన కట్టం అర్జమ్మ, ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ గ్రామానికి చెందిన అన్నపూర్ణలు తమ ధరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో గణతంత్ర వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. వేడుకలు నిర్వహణకు పరేడ్, మార్చ్‌ఫాస్ట్, పోలీస్ గౌరవ వందన నిర్వహణ కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని పోలీస్ అధికారులను సూచించారు. కార్యక్రమాలు టైం టూ టైం నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాకల అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జనవరి 8 - ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## అటవీ భూమిని అక్రమంగా సాగు చేసినందుకు జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, జనవరి 8 - ప్రభాతవార్త: అటవీ భూమిని అక్రమంగా సాగు చేసినందుకు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సువరిత సోమవారం తీర్పు చెప్పారు. ఫారెస్టు రేంజ్ చాతకొండ పరిధిలోని వన్యప్రాణులు నివాసం ఉండే కిన్నెరసాని ఏరియాలో టేకులపల్లి మండలంకు చెందిన గ్రామస్తులు గోపాలస్వామి, రామస్వామి, సీతయ్య, మెట్ల రమేష్, జారి సమ్మయ్య, రమేష్, కుంజా ఎర్రయ్య, బుర్ర రోశయ్యలు 2013 ఆగస్టు 5న 25 హెక్టార్ల అటవీ భూమిని నరికి సాకుకుంటుండగా చాతకొండ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ నగేష్ తన సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పై వారిపై కేసు నమోదు చేసి ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ వాణాల నరసింహాచారీ దర్యాప్తు అనంతరం ఛార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో గోపాలస్వామి, రోశయ్యలు చనిపోయారు. కోర్టుల సాక్షులను విచారించిన అనంతరం 8 మందికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించండి

**క్రీడాకారులను పోలీస్‌శాఖ ప్రోత్సహిస్తుంది**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 8 - ప్రభాతవార్త: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులను పోలీస్‌శాఖ ప్రోత్సహిస్తుందని జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజు అన్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా క్రీడా సంఘాల సమన్వయ కమిటీ ప్రతినిధి పెద్దపాటి కాశీహుస్సేన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... యువతీ, యువకులు బాల, బాలికలు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలని, తద్వారా మంచి క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొంది ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా మంచి ఉద్యోగాలు పొందవచ్చని అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌సిప్ పోటీల్లో 53 కేజీల విభాగంలో వెండి పతకం గెలుపొందిన జిల్లాకు చెందిన టి.మానసను ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) విజయబాబు అభినందించారు. ఈకార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ నర్సింగరావు, ఆర్ఐ సుధాకర్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి మొగిలి, నిహారిక పాల్గొన్నారు.

## మత రాజకీయాలకు కాలం చెల్లింది

**-పార్టీ బలోపేతం, విస్తరణకు పార్టీ శ్రేణులు శ్రమించాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

భద్రాచలం, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశం కల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ.. ఇండియా కూటమిని ఢీకొనే శక్తి ఎన్డీయేకు లేదని, రానున్న సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచి తప్పకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మతాలు, కులాలు మధ్య చిచ్చులు పెట్టి 10 సంవత్సరాల కాలాన్ని నెట్టుకొచ్చారని, కానీ దేశంలో మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ఇంకా మంత,ం కులం, ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తే ప్రజలు రానున్న ఎన్నికల్లో సరైన తీర్పు ఇస్తారని ఆయన అన్నారు. జిల్లాలో మరింత పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు బలోపేతంకు గ్రామ శాఖల నుంచి జిల్లా స్థాయి వరకు శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శ ఎస్‌కే.సాబీర్ పాషా జిల్లా రాజకీయ రిపోర్ట్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పట్టు సాధించాలని, జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నరసయ్య, ముత్యాల విశ్వనాధం, మున్నా లక్ష్మి కుమారి, కే.సారయ్య, ఏపూరి బ్రహ్మం, కమటం వెంకటేశ్వరరావు, ఎస్‌డీ సలీమ్, చంద్రగిరి శ్రీనివాసరావు, రావులపల్లి రవికుమార్, నరాటి ప్రసాద్, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి మొదటివారంలో ఐటిడిఏ పాలక వర్గం సమావేశం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



భద్రాచలం ప్రభాతవార్త: సోమవారం ఐటీడీఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ యూనిట్ అధికారులతో ఫిబ్రవరి నెల 2024 మొదటి వారంలో ఐటీడీఏ పాలకవర్గం సమావేశం జరుగునని, అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై రివ్యు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న అన్ని శాఖల అధికారులు పాలకవర్గం సమావేశమునకు అందరూ నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత యూనిట్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎం అండ్ హెచ్ఓ శిరీష, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, అన్ని శాఖలకు సంబంధించిన యూనిట్ అధికారులు పాల్గొన్నారు.